## ప్రజా సమస్యలను చిత్తశుద్ధితో పరిష్కరించాలి

**- ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి : జిల్లా కలెక్టరు**



**కర్నూలు విద్య, నవంబర్ 4, ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టం-పిజిఆర్ఎస్)కు సంబంధించి వచ్చే ప్రజా సమస్యలను చిత్తశుద్ధితో పరిష్కరించాలని కలెక్టరు అధికారులను అదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా జిల్లా కలెక్టరు ప్రజల నుండి వినతులు స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టరు ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు. ఈసందరర్బంగా కలెక్టరు మాట్లాడుతూ ప్రజల సమస్యలను జాప్యం లేకుండా సంతృప్తికరమైన పరిష్కారం ఇవ్వాలని కలెక్టర్ అదేశించారు. కొంత మంది అధికారులు వచ్చిన ఆర్జీకి సరైన ఎండార్స్‌మెంట్ ఇవ్వడం లేదని కలెక్టరు అసంతృప్తి వ్యక్తం చేశారు. కొన్ని శాఖల అధికారులు సంబంధం లేదని అంశాలను అప్లోడ్ చేయడంపై కలెక్టరు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలా అప్లోడ్ చేసిన వెల్దుర్తి ఇవోపిఆర్డీపై చార్జెస్ ఫ్రేమ్‌చేయాలని కలెక్టరు జిల్లా పరిషత్ సిఈఓ, డిపిఓను అదేశించారు. అదేవిధంగా కర్నూలు మున్సిపాలిటికి సబంధించిన టౌన్ ప్లానింగ్ ప్లానింగ్ విభాగపు అధికారిపై కూడ చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌ను కలెక్టరు అదేశించారు. సిఎం కార్యాలయం నుండి వచ్చిన ఫిర్యాదులు 20 పెండింగ్‌లో ఉన్నాయని వాటికి అత్యంత ప్రాధాన్యత ఇస్తు సరైన విధంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టరు అధికారులను అదేశించారు. అలాగే రీ ఓపెన్ కేసులకు సంబంధించి మొత్తం 21 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని అందులో రెవిన్యూలో 14, రిజిస్ట్రేషన అండ్‌స్టాంప్స్‌లో 3, సర్వేలో 2, పంచాయితీరాజ్ 2, పోలీస్, ఆర్‌డబ్ల్యుఎస్ వద్ద ఒక్కొక్కటి ఉన్నాయని వాటిని త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టరు అధికారులను అదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టరు డా.బి నవ్య, డిఆర్వో వెంకటనారాయణమ్మ, స్పెషల్ డిప్యూటి కలెక్టర్లు కొండయ్య, చిరంజీవి, నాగప్రసన్న లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు జిల్లా టిడిపి.. సమన్వయ కమిటీ సమావేశం..!

**కర్నూలు హాస్పిటల్, నవంబర్ 4, ప్రభాతవార్త:** కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ సమావేశం సోమవారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు జిల్లా టిడిపి అధ్యక్షులు పి తిక్కారెడ్డి అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నిర్వహించడం జరిగింది. సమావేశానికి ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అరిపించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా కర్నూలు జిల్లా ఇంచార్జీ మంత్రి నిమ్మల రామానాయుడు, జిల్లా మంత్రి టీజీ భరత్, పార్లమెంటు సభ్యులు బస్తిపాటి నాగరాజు, ఎమ్మెల్యేలు కెఈ శ్యాంకుమార్, బొగ్గుల దస్తగిరి, బివి జయనాగేశ్వర్‌రెడ్డి, గౌరు చరితారెడ్డి, బిజెపి ఎమ్మెల్యే పార్థసారధి, ఆదోని నియోజకవర్గ ఇంచార్జీ మీనాక్షీ నాయుడు, వీరభద్ర గౌడ్ (ఆలూరు), రాఘవేంద్రారెడ్డి (మంత్రాలయం), కోడుమూరు మాజీ ఇంచార్జీ విష్ణువర్ధన్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, నంద్యాల జిల్లా పార్టీ అధ్యక్షులు మల్లెల రాజశేఖర్, మాజీ అధ్యక్షులు గౌరు వెంకటరెడ్డి తదితరులు హాజరయ్యారు. సమావేశంలో ప్రధానంగా పార్టీ సభ్యత్వ కార్యక్రమం గురించి, జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టుల గురించి, యురేనియం తవ్వకాల అంశం ఇతర అంశాలపై చర్చించడం జరిగింది. అనంతరం నగరంలోని హోటల్ మౌర్యాఇన్ పరిణయ హాల్ నందు తెలుగుదేశం, బిజెపి, జనసేన ఎన్డియే కూటమి నాయకుల సమావేశం నిర్వహించబడింది. సమావేశంలో మూడు పార్టీల మధ్య సమన్వయంతో ముందుకు వెళ్తెందుకు నాయకులు పలు సలహాలు, సూచనలు చేయడం జరిగింది.



# కన్నుల పండువగా.. కార్తిక సోమవారం

**శ్రీగిరి క్షేత్రం కార్తిక సోమవారం నాడు.. భక్త జనసందోహంతో కిక్కిరిసి పోయింది. పుర వీదులన్ని జనసంద్రంతో నిండుకుంది. ఆ దేవదేవుని కన్నులారా వీక్షించేందుకు భక్తులు పరవశించారు. అదిగో.. శ్రీశైలం - అల్లాదిగో.. శ్రీశైలం అంటూ.. తెలుగు రాష్ట్రాల నుండి తండోపతండాలుగా మల్లయ్య దర్శనం కోరకు పరుగుపరుగున తరలివచ్చారు.**



**శ్రీశైలంప్రాజెక్టు, నవంబర్04, ప్రభాతవార్త** మల్లన్న దర్శనంకోరకు దారులన్ని వాహనాల రద్దిని తలపించాయి. కార్తిక మొదటి సోమవారం నాడు భక్తులు వేకువజామున నుండే అధిక సంఖ్యాలో ఆలయాన్ని సందర్శించారు. అలాగే వేకువజాము నుంచే భక్తులు పాతళగంగలో పుణ్యస్నానా లాచరించుకోని శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనార్థమై ఆలయానికి చేరుకున్నారు. శ్రీశైలం మహపుణ్యక్షేత్రం కార్తికశోభతో కళకళలాడింది. ఆలయ గంగందర మండపం వద్ద కార్తిక దీపాలని వెలిగిస్తూ భక్తి శ్రద్దలతో తమను చల్లగా చూడు స్వామి అంటూ మల్లన్న స్వామిని మనసార వేడుకుంటున్నారు.

**దర్శనం ఏర్పాట్లు:** కార్తికమాసంలో ప్రభుత్వ సెలవుదినాలు, కార్తిక సోమవారాలు మరియు కార్తికపౌర్ణమి రోజులలో భక్తులు అధిక సంఖ్యాలో క్షేత్రానికి చేరుకోవడం జరిగింది. భక్తులందరు సంతృప్తికరంగా శ్రీస్వామి అమ్మవార్లను దర్శించుకునేందుకు వీలుగా దర్శన ఏర్పాట్లు చేయడం జరిగింది.

**సిబ్బందికి ప్రత్యేక విధులు:** భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆయా సదుపాయాలను కల్పించేందుకై దేవస్థానం పర్యవేక్షకులకు, ఇతర సిబ్బందికి ప్రత్యేక విధులను కేటాయించడం జరిగింది.

**దర్శనం ఏర్పాట్లు:** వేకువజామున గం.3.00 లకు ఆలయ ద్వారాలు తెరచి, ప్రాతకాల పూజల అనంతరం వేకువజామున గం.4.30 ల నుంచి సాయంకాలం గం.4.00ల వరకు దర్శనాలు కల్పించబడుతున్నాయి. అదే విధంగా తిరిగి సాయంత్రం గం.5.30ల నుంచి రాత్రి గం.11.00ల వరకు దర్శనాలు కొనసాగాయి. ఈ రద్ది రోజులల్లో భక్తులకు స్వామివారి అలంకార దర్శనం మాత్రమే కల్పించబడుతుంది. అదే విధంగా రద్దిరోజులలో గర్భాలయ అభిషేకాలు పూర్తిగా నిలుపుదల చేయబడుతాయి. రెండు విడతలుగా రుద్ర హోమం, మృత్యుంజయహోమం జరిపించబడుతున్నాయి. గర్భాలయ ఆర్జిత అభిషేకాలు, సామూహిక ఆర్జిత అభిషేకాలు నిలుపుదల చేయబడ్డాయి. భక్తుల సౌకర్యార్థం శ్రీస్వామి అమ్మవార్ల అలంకార దర్శనం మాత్రమే అవకాశం కల్పించబడింది. అదే విధంగా కార్తికమాసంలో మొత్తం 16 రోజులు (భక్తులరద్ది అధికంగా ఉండే రోజులు) శ్రీస్వామివార్ల స్పర్శదర్శనం కూడా నిలుపుదల చేసి శ్రీస్వామివార్ల అలంకార దర్శనం మాత్రమే కల్పించబడింది. కాగా సాధరణ రోజులలో రోజుకు మూడు విడతలుగా సామూహిక ఆరిజత అభిషేకములకు, శ్రీస్వామివారి స్పర్శదర్శనానికి వీలు కల్పించబడుతుంది.

**క్యూలైన్లలో అల్పాహారం:** కార్తికమాసంతా క్యూకాంప్లేక్స్‌లో వేచిఉండే భక్తులకు నిరంతరం అల్పాహారం మరియు మంచినీరు అందజేయబడుతున్నాయి. అదే విధంగా ఈ ఉదయం వేళలలో వేడిపాలు కూడా అందజేయబడ్డాయి.

**కార్తికదీపోత్సవం:** భక్తులు కార్తికదీపారాధన చేసుకునేందుకు వీలుగా ఆలయ ఉత్తరమాడ శివవీది మరియు గంగాధరమండపం వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగింది.

అన్నప్రసాద వితరణ:-భక్తులకు అన్నదాన భవనములో ఉదయం 10.30 నుండి అన్నప్రసాదాల వితరణ చేయబడుతున్నాయి. అలాగే సాయంత్రం గం.6.30ల నుంచి భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేయబడుతుంది.

**లడ్డుప్రసాదాలు:** కార్తికమాసంలో వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అవసరమైన సంఖ్యాలో లడ్డు ప్రసాదాలు సిద్దం చేయబడ్డాయి.



## ఉల్లిగడ్డల రైతులకు భరోసా.. ఇచ్చిన కూటమి ప్రభుత్వం

- రాష్ట్ర ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం
- కూటమి ప్రభుత్వంలోనే.. అధిక ధర పలుకుతుంది

2లో



**కర్నూలు అర్బన్, నవంబర్ 4, ప్రభాతవార్త:** ఉల్లిరైతుకు నష్టం జరగకుండా చర్యలు తీసుకుంటామని రైతులకు అన్నివిధాల మా కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని జిల్లా ఇంచార్జీ మంత్రి, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. కర్నూలు వ్యవసాయ మార్కెట్‌యార్డును జిల్లా ఇంచార్జీ మంత్రి, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్‌ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్‌తో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగామంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం అన్నారు. రైతులకు నష్టం కష్టం లేకుండా పరిపాలన సాగాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆకాంక్ష అన్నారు.

## పరమేశ్వరా చల్లగా.. చూడవయ్యా

- పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి
- చెరుకులపాడు శివాలయంలో మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి పూజలు..



**వెల్దుర్తి, నవంబర్4, ప్రభాతవార్త** పరమేశ్వరా ప్రజల కష్టాలను దూరం చేసి చల్లగా చూడవయ్యా అని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి వేడుకున్నారు. మండలంలోని చెరుకులపాడు గ్రామంలోని శివాలయంలో కార్తీక మాసం మొదటి సోమవారం కావడంతో ఆమె శివునికి అభిషేకంతో పాటు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు ఆమెకు తీర్థప్రసాదాలు అందించారు. ఆమె వెంట కుటుంబసభ్యులు కంగాటి వాసంతి, భువనేశ్వరమ్మ, కంగాటి రాంమోహన్‌రెడ్డి, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## సంగమేశ్వరంలో.. కార్తీక మాస పూజలు..!



**కొత్తపల్లి, నవంబర్ 4, ప్రభాతవార్త:** కొత్తపల్లి మండలంలోని సప్తనదుల సంగమేశ్వరంలో పెరిగిన భక్తుల తాకిడితో సోమవారం కార్తీకశోభ నెలకొంది. ఆలయ పురోహితులు తెలకపల్లి రఘురామశర్మ సామూహిక సత్యనారాయణ వ్రతం నిర్వహించారు. కార్తీకమాసంలో తొలి సోమవారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి సప్తనదుల్లో స్నానాలు అచరించి సంగమేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ భద్రతను ఎస్ఐ కేశవ పరిశీలించారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకోవాలని భక్తులకు పలు సూచనలు ఇచ్చారు.

## ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి

**: పిజిఆర్‌యస్‌కు 178 విజ్ఞప్తులు**



**నంద్యాల, నవంబరు 4. ప్రబాతవార్తప్రతినిధి** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో స్వీకరించిన పెండింగులో ఉన్న 1020 దరఖాస్తులను సత్వరమే పరిస్కరించాలని అలాగే సియంఓ నుండి వచ్చిన అర్జిలను వెంటనే పరిస్కరించాలని కలెక్టరు రాజకుమారి జిల్లా అదికారులను అదేశించారు. సోమవారము కలెక్టరేట్లోని పిజిఅర్‌యస్ హాలోంల పబ్లిక్ గ్రీవెన్సు రిడ్రసెల సిస్టం కార్యక్రమంలో పాల్గొని జిల్లాలోని వివిద ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలనుంచి వినతులను కలెక్టరు స్వీకరించారు. ఇందులో జేసి విష్ణుచరణ్‌ఇఅర్ఓ రాముునాయక్, స్పెషల్ డిప్యుటి కలెక్టర్లు పాల్గొన్నారు. ఈసందర్బముగా కలెక్టరు మాట్లాడుతూ ముఖ్య మంత్రి కార్యాలయం నుండి వచ్చిన ప్రజా పిర్యాదులపై ప్రత్యేకశ్రర్ద తీసుకుని వెంటనే పరిస్కారం చూపాలన్నారు. పిజిఅర్‌యస్ ద్వారా స్వీకరించినే వినరతులు నిర్ణీత కాలవ్యవదిలో పరిస్కారించాలని పదే పదే చెబుతున్న ఎందుకు శ్రర్ద తీసుకోవడము లేదిన కల్క్టెరు అసంతృప్తి వ్యక్తం చేశారు. 24గంటలు 48 గంటలు 72గడంటలు లోపల పరిస్కారించే సమస్యలను ఎందుకు పరిస్కారించలేక పోతున్నారని కలెక్టరు ప్రశ్నించారు. పెంగింగులో ఉన్న 1020 పిర్యాదులలో 759 పిర్యాదులు రెవన్యు శాఖకు సంబందించినవే ఉన్నాయని అర్డిఓలు ప్రత్యేక దృష్టి సారించి వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పిర్యాదులను సరైన రీతిలో ఎండార్స్ ఇవ్వకపోవడముతో వల్లె రీఓపన్ అవుతున్నాయని సమస్యలపై కనీ దృష్టి పెట్టడము లేదని కలెక్టరు అన్నారు. రీఓపన్ అయ్యే పిర్యాదుల కంటే ముందే సంబందిత అదికారులకు మెమో వెల్లాని కల్క్టెరు పిజిఅర్‌యస్ అదికారులను అదేశించారు. నంద్యాల పట్టణంలోని జగజ్జనని నగరుకు చెందిన ఉమాదేవి తాను కర్నూలు వెంచర్ సర్వే 1722 లో 2.50 పెట్ల స్థలం వున్నదని స్థలం పక్కన దక్షిణం వైపు మరియు తూర్పు వైపు పంట కలువ ప్రవహిస్తున్ననేపద్యములో పంట కాలువ ను అక్రమించుకుని కొందరు ఈ స్థలాన్ని కూడా అక్రమించుకున్నారని రీ సర్వే జరిపించి తనకు న్యాయం చేయాలనరి కోరుతూ కలెక్టరు వినతి పత్రము ఇచ్చారు. ఈ ఇంకా 178 అర్జిలు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అర్జిలు పెట్టుకున్నారు.

## అందరికి న్యాయం చేస్తా - మంత్రి బిసి

**కోవెలకుంట్ల, నవంబరు 4, ప్రబాతవార్త** పార్టి కోసం నిత్యము శ్రమపడ్డ ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తానని ఎవరు అదౌర్య పడ వద్దని రాష్ట్ర రోడ్డు భవనాలు, పెట్టుబడులు, మౌళిక వసతుల శాక మంత్రి బిసి జనార్ధనరెడ్డి అన్నారు. సోమవారము కోవెలకుంట్ల, సంజామలమండలాల కార్యకర్తలతో మంత్రి బిసి జనార్ధనరెడ్డి బెటీ అయ్యారు ఈసందర్బముగా అయన వారిని ఉద్దేశించి మాట్లాడుతూ పార్టి కోసం నిత్యము శ్రమించిన కార్యకర్తలను ఎవరికి అన్యాయం చెయ్యని వారికి తాను ఎప్పుడు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు మీరందకికి న్యాయం చేసే బాద్యత నాపై ఉందని చెప్పారు. అయితే అందరకు కాస్త సమన్వయము పాటించాలని చెప్పారు. మన పార్టి అదికారములో ఉందిన ఇతరులు గర్వ పడే మంచి పనులు చేయాలని కోరారు. విమర్శలు ఎవరు తావు ఇవ్వవద్దని చెప్పారు. ఈ కార్యక్రమంలో రెండు మండలా నాయకులు పాల్గొన్నారు.



## సాగునీటి సమస్యలకు.. పరిష్కారం..!

- మంత్రి నిమ్మల ఆధ్వర్యంలో జిల్లా అభివృద్ధి సమీక్ష కమిటీ సమావేశం
- అక్రమ ఇసుక రవాణాపై ఉక్కుపాదం
- ఉల్లిరైతులకు సమస్యలు రాకుండా కాపాడుదాం
- యురేనియంపై ఆందోళన అనవసరం





**కర్నూలు విద్య, నవంబర్ 4, ప్రభాతవార్త:** జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల పరిస్థితి అధ్వానంగా మారిందని ఆ ప్రాజెక్టులను ఆధునీకరించి సాగునీటి సమస్య లేకుండాచేస్తామని జిల్లా ఇంచార్జీ మంత్రి నిమ్మల రామ నాయుడు ప్రకటించారు. గత ప్రభుత్వ పాలనలో నీటి ప్రాజెక్టుల పరిస్థితి 20 సంవత్సరాల వెనక్కు వెళ్లిందని విమర్శించారు. ప్రస్తుతం తమ పార్టీ వ్యవసాయానికి ప్రాధాన్యత ఇస్తు సాగునీటి సమస్యలను పరిష్కరిస్తుందని ఆయన అన్నారు. కర్నూలులోని సునయన ఆడిటోరియంలో కలెక్టరు రంజిత్‌బాషా అధ్యక్షతన జిల్లా ఇంచార్జీ మంత్రి నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో డిడిఆర్‌సి సమావేశం జరిగింది. సమావేశానికి మంత్రి టీజీ భరత్‌తోపాటు ఎమ్మెల్యేలు గౌరుచరితారెడ్డి, బొగ్గుల దస్తగిరి, బివి జయనాగేశ్వర్‌రెడ్డి, పార్థసారథి, వీరుపాక్షి, కెఈ శ్యాంబాబు, ఎంపీలు బస్తిపాటి నాగరాజు, బైరెడ్డి శబరిలతో పాటు ఇతర ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు. పలు సమస్యలను మంత్రికి వివరించారు. ప్రజా ప్రతినిధులు చెప్పిన సమస్యల పట్ల మంత్రి నిమ్మల సానుకూలంగా స్పందించారు. ప్రతి విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని జిల్లా అభివృద్ధికి కృషిచేస్తానని హామి ఇచ్చారు. ఈసమావేశంలో ప్రధానంగా నీటి ప్రాజెక్టులపై చర్చ జరిగింది. పాణ్యం ఎమ్మెల్యే మాట్లాడుతూ అలగనూరు రిజర్వాయర్ మరమ్మత్తులు చేపట్టక పోతే తాను నిరాహారదీక్ష చేస్తానని ప్రకటించారు. సమస్యలు పరిష్కరిస్తామని మంత్రి నిమ్మల హామి ఇచ్చారు. అదేవిధంగా జిల్లాలో ఉచిత ఇసుక అమలు చేస్తున్నామని మంత్రి పేర్కొంటూ, అమ్ముకోవడనికి, ఇతర ప్రాంతాలకు తరలించడానికి ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలోని కప్పట్రాళ్ళ ప్రాంతంలో యురేనియం తవ్వకాలపై జరుగుతున్న ఆందోళన పట్ల మంత్రి స్పందించారు. ఆ విషయంపై ఏవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. యురేనియం ఉందా లేదా అనే విషయంపై ఇప్పటి వరకు పూర్తి స్పష్టత రాలేదన్నారు. గత ప్రభుత్వం చేస్తున్న రాజకీయ వివాదం అని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో అయా ప్రాంతాల్లో సర్వేలు చేసి యురేనియం ఉందని తేల్చారని అందుకు సబంధించిన నివేదికలు వైసీపీ ప్రభుత్వమే తయారుచేసిందన్నారు. కానీ ప్రస్తుతం యురేనియం తవ్వకాలను అడ్డుకోవాలని అందోళన చేయిస్తుందని మంత్రి విమర్శించారు. అయితే వైసీపీ మాయలో పడవద్దని ఇప్పటి వరకు యురేనియం ఉందా లేదా అన్న విషయమే స్పష్టత లేదని తవ్వకాల విషయం ఎక్కడ పరిశీలనలో లేదని వివరించారు. ఉల్లిరైతులను కచ్చితంగా ఆదుకుంటామని మంత్రి నిమ్మల ప్రకటించారు. గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడడమే కాక గతంలో జరిగిన అభివృద్ధి సైతం నాశనం చేశారని మంత్రి విమర్శించారు. ఏది ఏమైనా జిల్లాలో ఉన్న సమస్యలన్ని పరిష్కరించి అభివృద్ధికి బాటలు వేస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు వివరించారు.

## యురేనియం తవ్వకాలు మాకొద్దు..!

- అనుమతులు ఆపాలంటూ రాస్తారోకో, బైఠాయింపు, ఆందోళన
- యురేనియం తవ్వకాలపై కదిలి వచ్చిన గ్రామాలు

**దేవనకొండ, నవంబరు 4, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కప్పట్రాళ్ల రిజర్వువ ఫారెస్ట్‌లో యురేనియం తవ్వకాలు మాకొద్దు అంటూ బంటుపల్లి, బేతపల్లి, గుండ్లకొండ, గుడిమిరాళ్ల, చెల్లెలచెలిమిల, మాదాపురం, కె వెంకటాపురం, ఈదుల దేవరబండ, మాచాపురం గ్రామాల వేలాదిమంది ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి ఈదుల దేవరబండ బస్సుస్టేజి వద్ద కర్నూలు-బళ్లారి రహదారిపై సోమవారం రాస్తారోకో, బైఠాయింపు, ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు బైఠాయింపు ఆందోళన కార్యక్రమం జరిగింది. ఈ ఆందోళన కార్యక్రమంతో దాదాపు 4గంటలసేపు కిలోమీటర్ల పరిధి మేర వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. రాస్తారోకో బైఠాయింపు కార్యక్రమంలో ఈ సందర్భంగా కొంతమంది



మహిళలు క్రిమిసంహారక మందు డబ్బాలు చేతబట్టి మా ప్రాణాలైనా అర్పిస్తాం యురేనియం తవ్వకాలు నిలిపివేయాలంటూ నినాదాలు చేశారు. ఆందోళనతో కొంతసేపు ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. అదేవిధంగా కరివేముల వద్ద కర్నూలు-బళ్లారి రహదారిపై గ్రామస్తులు రాస్తారోకో చేశారు. దేవనకొండ క్రాస్ రోడ్డు నుండి ఈదుల దేవరబండ స్టేజ్ వరకు పోలీసులు మోహరించారు. ప్రజలు ఆందోళన విరమించక పోయేసరికి జిల్లా కలెక్టర్ రంజిత్ భాష ఆదేశాలతో పత్తికొండ డిఎస్పీ వెంకటరామయ్య, ఆర్డీఓ భరత్ నాయక్, ఆదోని ఫారెస్ట్ డివిజనల్ అధికారి తేజస్విని అక్కడకు చేరుకుని ఆందోళన నిర్వహిస్తున్న వారితో మాట్లాడి యురేనియం తవ్వకాలు చేపట్టడం లేదని కలెక్టర్ తెలియజేయడంతో ఆందోళన విరమింపచేశారు.

**యురేనియంపై ప్రజలకు అవగాహన కల్పిస్తాం :** కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్ట్‌లో యురేనియం తవ్వకాల గురించి ఎలాంటి అనర్థాలు జరగవని ప్రజల్లో అవగాహన కల్పించడం జరుగుతుందని ఆదోని డివిజనల్ ఫారెస్ట్ అధికారి తేజస్విని, మండల తహశీల్దార్ లోకేశ్వరరావు, డిప్యూటీ తహశీల్దార్ సుదర్శనం, ఎంపిడిఓ గౌరీదేవిలు తెలిపారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశంలో యురేనియం అటామిక్ మినరల్ డైరెక్టరేట్ ఎక్స్‌ప్లరేషన్ రీసెర్చ్ ఇద్దరు ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాల ప్రజలకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకుంటామని చర్చించారు. ఈ సమావేశంలో వివిధ గ్రామాల విఆర్ఓలు పాల్గొన్నారు.

## శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న.. ఎమ్మెల్యే బుడ్డారాజశేఖర్‌రెడ్డి

**శ్రీశైలంప్రాజెక్టు, నవంబర్04, ప్రభాతవార్త** అష్టదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైల మహాపుణ్యక్షేత్రంను సోమవారంనాడు శ్రీశైలం నియేజవర్గం ఎమ్మెల్యే బుడ్డారాజశేఖర్‌రెడ్డి శ్రీశైల మల్లన్నను దర్శించుకున్నారు. ముందుగా వారికి ఆలయ రాజగోపురం వద్ద దేవస్థానం ఇన్‌చార్జ్ ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి, అర్చకస్వాములు, అధికారులు సాదర స్వాగతం పలికారు. అనంతరం శ్రీస్వామిఅమ్మవారి ఉభయ దేవాలయాలను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం వారికి అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని ప్రాకార మండపంలో అర్చకస్వాములు, వేదపండితులు వేదఅశీర్చనములు వల్లించగా, అర్చకస్వాములు తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం ఇన్‌చార్జ్ ఈఓ శ్రీస్వామివార్ల శేషవస్త్రములతో ఘనంగా సత్కరించి లడ్డు ప్రసాదాలను అందజేసారు. తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల చిత్రపటంను భహుకరించారు. పవిత్రమైన కార్తిక మాసంలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి శివమాలను స్వీకరించారు.



## ఉల్లిగడ్డల రైతులకు భరోసా..ఇచ్చిన కూటమి ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి ) :

ముఖ్యమంత్రి అదేశాల మేరకు కర్నూలు ఉల్లి మార్కెట్‌యార్డును సందర్శించామన్నారు రాయలసీమ జిల్లాలతో పాటు తెలంగాణ, మహారాష్ట్ర నుండి కూడ ఇక్కడి మార్కెట్‌యార్డుకు పెద్ద ఎత్తున ఉల్లి వస్తుందన్నారు. అటు రైతుకు ఇటు వినియోగదారుడికి మేలు చేకూరే విధంగాచర్యలు చేపడతామని మంత్రి తెలిపారు. గత నెలలో ఇనాం పోర్టల్‌లో సాంకేతిక సమస్యలు రావడంలో కొన్ని ఇబ్బందులు వచ్చాయని రైతులకు ఏవిధమైన ఇబ్బందులురాకుండా అప్‌లైన్‌లో కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం అదేశాలు జారీచేసిందన్నారు. అక్టోబర్ నెలలో మార్కెట్‌యార్డుకు 2.25 లక్షల క్వింటాళ్లు ఉల్లి వచ్చిందని గత ఏడాది అక్టోబర్‌లో కేవలం 52 వేల క్వింటాళ్ళ ఉల్లి మాత్రమే వచ్చిందన్నారు. గత సంవత్సరం కంటే నాలుగు రెట్లు అధిక దిగుబడి వచ్చినా రైతుకు నష్టం జరగకుండా కొనుగోలు చేయడం జరిగిందన్నారు. గతనెలలో కొనుగోలు చేసిన ధర కూడ సగటుగా 3,180 రూపాయలతో కొనుగోలు చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో అతితక్కువ 50 వేల క్వింటాళ్లు ఉల్లి వస్తే కూడ వారు కొనుగోలు చేసింది. సగటుగా క్వింటా రూ.2400లు మాత్రమే అని యద్దేవా చేశారు. గతంలో కంటే నాలుగు రెట్లు దిగుబడి అధికంగా వచ్చిన గతప్రభుత్వ ధరల కంటే ఎక్కువ ధరను రైతులు పొందారన్నారు. దిగుబడి ఎంత వచ్చినా రైతులకు ఏమాత్రం నష్టం వాటిల్లకుండా కొనుగోలుచేసే బాధ్యత మా కూటమి ప్రభుత్వం తీసుకుందన్నారు. మార్కెట్‌యార్డులో రెండు షెల్టర్‌లను ఏర్పాటు చేయడంతో పాటు హామాలిలకు తగిన సౌకర్యాలు కల్పిస్తామని అలాగే ట్రాఫిక్‌సమస్య కూడ పరిష్కరించేందుకు పోలీస్‌శాఖతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. గత ప్రభుత్వం వ్యవసాయం హర్టికల్చర్‌లను గాలికి వదిలేసిందన్నారు. గత ఐదు సంవత్సరాల కాలంలో ఒక ఏకరానికి కూడ డ్రిప్ ఇరిగేషన్ ఇవ్వలేదని ఇరిగేషన్ కూడ నీరుగార్చరన్నారు. 2014-19 సంవత్సరంలో మా ప్రభుత్వం రాయలసీమ ప్రాంతాలకు రూ.11వేల కోట్ల నిధులు ఖర్చుచేయడం జరిగిందని గత ప్రభుత్వం ఐదు సంవత్సరాల పరిపాలనలో కనీసం రూ.2 వేల కోట్ల నిధులు కూడ రాయలసీమ ప్రాంతాలకు ఖర్చుచేయలేదని గుర్తుచేశారు. రైతాంగానికి ఉపయోగపడేవిధంగా అటు ఇరిగేషన్ వ్యవస్థను ఇటు రైతాంగాని న్ని కాపాడుకునేవిధంగా ముందుకు వెళ్తామని తెలిపారు. చుట్టుపక్కలున్న 8 జిల్లాలకు కర్నూలు మార్కెట్‌యార్డు నడిబొడ్డున ఉన్నందున రైతులు ఇబ్బంది పడకుండా దళారులు సిండికెట్ అవ్వకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు అదేశాలు జారీచేశామన్నారు. కోడుమూరులో కూడ ఉల్లిమార్కెట్‌ను అభివృద్ధి చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. తొలుత ఉల్లిరైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. లాలప్ప, రామాంజనేయులు అనే రైతులతో మాట్లాడుతూ ఎకరానికి ఎంత ఖర్చు అవుతుంది, ఎంత దిగుబడి వస్తుంది. ట్రాన్స్‌పోర్టు చార్జీలకు ఎంత ఖర్చు అవుతుంది తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్, ఎంపీ బస్తిపాటి నాగరాజు, జిల్లా కలెక్టరు పి రంజిత్ బాషా, జేసి బి నవ్య, కర్నూలు ఆర్డీఓ సందిప్‌కుమార్, మార్కెట్‌యార్డు సెక్రెటరీ ఆర్ జయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 15లోపు పంటల భీమా ప్రీమియం చెల్లించండి

– మండల వ్యవసాయ అధికారి విష్ణువర్ధన్‌రెడ్డి



**ఆత్మకూరు, నవంబర్04, ప్రభాతవార్త:** రబి పంటలో సాగు చేస్తున్న పంటలకు సంబందించిన భీమా ప్రీమియంను రైతులు చెల్లించుకునే విదంగా ముందుకు రావాలని మండల వ్యవసాయశాఖ అధికారి విష్ణువర్ధన్‌రెడ్డి సోమవారం ఒ ప్రకటనలో పేర్కొన్నారు. రైతులు పంటల భీమా పరిహారం పొందాలంటే భీమా పరిహారం చెల్లించాలని అన్నారు. ప్రకృతి విపత్తులు ఆకాల వర్షాలు పంటలు నష్టపోయిన్నప్పుడు పరిహారం అందుకోవాలంటే ప్రతి రైతు తప్పని సరిగ్గా పంటల భీమా పరిహారం చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. వ్యవసాయ రుణాలు తీసుకోని రైతులు, కౌలు రైతులు, సచివాలయాలు ఉమ్మడి సేవా కేంద్రాల ద్వారా పంటల భీమా చెల్లించవచ్చని అన్నారు. వివరాలను జాతీయ పంటల భీమా పోస్టరులలో నమోదు చేయాలని సూచించారు. ఇప్పటికే బ్యాంకుల ద్వారా పంట రుణాలు తీసుకున్న రైతుల నుంచి భీమా ప్రీమియం మొత్తంను బ్యాంకులు వినియోగించుకున్నాయని సూచించారు. డిసెంబర్ 15లోపు పంటల భీమా ప్రీమియం చెల్లించాలని విజ్ఞాప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ సిబ్బంది లతమ్మ, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌టిఎఫ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా జవహర్‌నాయక్




**ఆత్మకూరు, నవంబర్04, ప్రభాతవార్త:** ఎస్‌టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు గోర్ల సుధాకర్ అధ్యక్షతనంలో జరిగిన నంద్యాల జిల్లా కేంద్రంలో కౌన్సిల్ సమావేశంలో ఎస్‌టిఎఫ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర గౌరవఅధ్యక్షులుగా ఉపాధ్యాయులు జవహర్‌నాయక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఆ సంఘం నాయకులు సోమవారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అల్లూరి స్ఫూర్తితో ఆశయ సాధన కోసం సేవలాల్ మహారాజ్ ఆశీస్సులతో నిరంతరం గిరిజన ఉద్యోగుల విద్యార్థుల సమస్యలపై పోరాడుతానన్ని అన్నారు. ఆపదలో ఉన్న గిరిజనులకు ఆదుకుంటానన్ని వివరించారు. ముఖ్యంగా తల్లిదండ్రులు లేని గిరిజన విద్యార్థులకు తమ సహాయ సహకారాలు ఎల్లవేళా అందిస్తూ నిర్మాణాత్మకంగా సంఘాన్ని బలోపేతం చేస్తామని ఆయన అన్నారు. ఉపాధ్యాయ సంఘం గౌరవ అధ్యక్షుడుగా ఎంపిక కావడంపై ఎస్‌టిఎఫ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు శాలువ, పూలమాలతో ఘనంగా సత్కరించడంతో తోటి ఉద్యోగులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాలం గిరికుమార్, సంయుక్త కార్యదర్శి మత్రునాయక్, రామకృష్ణ, చంద్రమోహన్, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## తనిఖీలు చేసిన సిటిఓ

**పత్తికొండ, నవంబరు 4, ప్రభాతవార్త :** పట్టణంలోని చిన్నచిన్న వాణిజ్య వ్యాపారాలు చేసుకునే వ్యాపారస్తుల వద్ద సిటిఓ (సేల్స్ ట్యాక్స్ ఆఫీసర్) సుబ్బయ్య సోమవారం తనిఖీ చేశారు. వ్యాపారస్తుల వద్ద బిల్లులు సక్రమంగా ఉన్నాయా..లేదా..అని పరిశీలించారు.

## భక్తులతో క్కిక్కిరిసిన దుర్గా భోగేశ్వరం

– భోగేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**గడివేముల, నవంబర్04, ప్రభాతవార్త;** మండలంలో దక్షిణకాశీగా పేరు పొందిన శ్రీ దుర్గా భోగేశ్వర ఆలయం కార్తీక సోమవారం సందర్బంగా భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుంచి మహిళలు ఆలయానికి చేరుకుని దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ఈవో రామానుజన్ స్వామివారిని దర్శించుకున్నారు. సుదూర ప్రాంతాల వచ్చిన భక్తులు ఆలయ ప్రధాన అర్చకులు శ్యాంసుందర్‌శర్మ దుర్గా సమేత భోగేశ్వరస్వామికి పంచామృతాభిషేకం నిర్వహించి పూజలు చేశారు. ఆర్యవైశ్య సత్రంలో భక్తులకు భోజన సదుపాయం కాశిరెడ్డి నాయన ఆశ్రమంలో ఏర్పాటు చేశారు. ఎస్ఐ సి.సి.నాగార్జునరెడ్డి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది రమణ, భక్తులు పాల్గొన్నారు.

## కుర్చీ వితరణ



**చాగలమర్రి, నవంబర్ 4, ప్రభాతవార్త:** అన్వీక్ష చాగలమర్రి పట్టణంలోని మండల విద్యాశాఖ కార్యాలయానికి యూ.టి.ఎఫ్. నాయకులు కుర్చీని సోమవారం అందజేశారు. స్థానిక ఎం.ఆర్.సి. కార్యాలయంలో ఎం.ఈ.ఓ. అనురాధ, న్యాంతుల్లా లకు కుర్చీని యూటిఎఫ్ జిల్లా అడక్ కమిటీ సభ్యులు డెన్నీ జాన్సన్, మండల సహాధ్యక్షులు ఏసుదాసు అందజేశారు., ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆశాజ్యోతి, డార్విన్, సిబ్బంది మాబు హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల ద్వారా విద్య ఉద్యోగావకాశాలను అందిపుచ్చుకోవాలి



**నంద్యాల, నవంబర్ 4, ప్రభాతవార్త, ప్రతినిధి:** ప్రతి ఒక్కరు క్రీడల ద్వారా విద్య, ఉద్యోగావకాశాలు అందిపుచ్చుకోవాలని ఎన్.ఆర్.ఐ. సురేంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. స్థానిక పద్మావతి నగర్ జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న అండర్-17 ఎస్.జి.ఎఫ్.బాలబాలికల టేబుల్ టెన్నీస్ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు సోమవారం ముగిసాయి. ఈ కార్యక్రమానికి కాలిఫోర్నియాలో నివాసం ఉంటున్న సురేంద్రనాథ్‌రెడ్డి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ టేబుల్ టెన్నీస్ రాష్ట్ర పరిశీలకులు శ్రావణ్‌కుమార్, ఐ.ఎం.ఏ. మాజీ అధ్యక్షుడు డా.రవికృష్ణ,నంద్యాల డి,యస్.డి.ఓ.ఎం.ఎన్.వి.రాజు ముఖ్య అతిథిదులు హాజరై ఫైనల్ మ్యాచ్ కు ముందు క్రీడాకారులను పరిచయం చేసుకొని టేబుల్ టెన్నీస్ ఆడి క్రీడాకారుల్లో ఉత్సాహం నింపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు క్రీడల్లో రిజర్వేషన్ ద్వారా ప్రతిభ కలిగిన క్రీడాకారులు విద్యా, ఉపాది రంగాల్లో ముందుకు సాగాలని తెలిపారు. అనంతరం టేబుల్ టెన్నీస్ రాష్ట్ర స్థాయి క్రీడల్లోటీం మరియు వ్యక్తిగత విభాగాల్లో విజేతలుగా నిలిచిన వారికి ముఖ్య అతిధుల చేతుల మీదుగా మెడల్స్, సర్టిఫికెట్లను అందజేశారు. జిల్లా విద్యాధికారి పి.జనార్ధనరెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఉన్నతాధికారి ఇన్స్‌పెక్టర్ ఆఫ్ ఫిజికల్ భానుమూర్తిరాజు సలహాలు, సూచనలతో జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య నిర్వాహక కార్యదర్శి పెరుమాళ్ళ శ్రీనాథ్ ఆధ్వర్యంలో క్రీడలు విజయవంతంగా ముగిశాయని వక్తలు తెలిపారు.

## ప్రతి రైతుకు పెట్టుబడి సాయం అందించాలి-సిపిఐ



**వెల్దుర్తి, నవంబర్4, ప్రభాతవార్త** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం ప్రతి ఏటా ప్రతి రైతుకు పెట్టుబడి సహాయం కింద రూ.20వేలు తక్షణమే నిదులు విడుదల చేసి అందించాలని సిపిఐ మండల కార్యదర్శి టి.క్రిష్ణ అన్నారు.స్థానిక సచివాలయం -2లో సోమవారం ఆయన సిపిఐ నాయకులు, రైతులతో కలిసి పంచాయతీ కార్యదర్శి భావనకు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా క్రిష్ణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక రైతులను విస్మరించి కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తుందన్నారు.తెలంగాణ ప్రభుత్వ తరహాలో ప్రతి రైతుకు రూ.2లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.ఖరీఫ సీజన్‌లో నష్టపోయిన సీమ రైతాంగానికి వరదలతో నష్టపోయిన కోస్తా తీర ప్రాంతాల రైతులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు డి.రాజు,ఏఐఎస్ఎఫ్ నాయకులు సుధీర్‌నాయుడు,సిపిఐ సహాయ కార్యదర్శి చిన్నమాదులు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనాన్ని మెనూ ప్రకారం వడ్డించాలి



**వెల్దుర్తి, నవంబర్4, ప్రభాతవార్త** మధ్యాహ్న భోజనాన్ని మెనూ ప్రకారం విద్యార్థులకు వడ్డించాలని ఎంఇఒ-1 ఇందిర అన్నారు.మండల కేంద్రమైన వెల్దుర్తి బాలికల ఉన్నతపాఠశాలను సోమ వారం ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు.రికార్డులు పరిశీలించి,మధ్యాహ్న భోజనాన్ని ఆమె రుచి చూశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని ఇవ్వాలన్నారు.అక్రమాలకు పాల్పడితే ఏజెన్సీ రద్దుకు సిఫార్సు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## చెంచు కాలనీలలలో సమగ్ర సర్వే పరిశీలన



**చాగలమర్రి, నవంబర్ 4, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చాగలమర్రి పట్టణంలోని చాగలమ్మ చెంచు కాలనీలో సమగ్ర సర్వేను సోమవారం ఎం.పి.డి.ఓ. రాజేంద్రప్రసాద్ పరిశీలించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చెంచుల సమగ్రాభివృద్దిపై సర్వే చేపట్టడం జరిగిందన్నారు.ఈ సర్వేలో భాగంగా చెంచులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. 34 కాలమ్స్‌తో కూడిన సమగ్ర సర్వేను రూపొందించి ప్రభుత్వానికి పంపడం జరుగుతుందని ఆయన తెలిపారు. చెంచు కాలనీలోని ఇళ్ళలో మౌలిక సదుపాయాలు,టాయిలెట్ వసతులు, రోడ్లు, తాగునీరు, పెషన్లు, రేషన్ కార్డులు, రెవెన్యూ పరమైన భూసమస్యలు తదితర అన్ని వసతులు సక్రమంగా ఉన్నాయా లేదా అని పరిశీలిస్తున్నామని, చెంచు ప్రజలు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొని రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డీ తాహీర్‌హుస్సేన్, పంచాయితీ కార్యదర్శిలు మనోజ్,ఫిరోజ్, విఆర్‌ఓలు సోహెల్, శారదమ్మ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ముస్లిం సంప్రదాయాలకు విరుద్దంగా వక్ఫ్ సవరణ బిల్లు



**ఆదోని, నవంబరు 4, ప్రభాతవార్త** ముస్లిం సంప్రదాయాలకు విరుద్దంగా వక్ఫ్ సవరణ బిల్లు ఉందని టిడిపి మైనార్టీస్ సెల్ రాష్ట్ర కార్యదర్శి,గుంతకల్ మైనార్టీ అబ్జర్వర్ గడ్డా ఫకృద్దీన్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ముస్లింల తరుపున టిడిపి ఎప్పుడు నిలబడే ఉంటుందన్నారు. మైనార్టీలకు వ్యతిరేకంగా కేంద్రప్రభుత్వం వక్ఫ్‌బోర్డు బిల్లుని ప్రవేశపెట్టిందని యావత్ భారతదేశం వ్యతిరేకిస్తుందన్నారు. ముస్లింలు ఇతరులకు విరాళం ఇవ్వొచ్చు..ఇతరులు మాత్రం వక్ఫ్‌బోర్డుకు ఇవ్వకూడదనడం చాలా అన్యాయమన్నారు. ముస్లింలకు నాన్ హిందువులు విరాళాలు ఇవ్వకూడదన్న బిల్లును మేము వ్యతిరేకిస్తున్నామన్నారు. ఈ చట్టాన్ని వ్యతిరేకిస్తూ విజయవాడలో భారీ బహిరంగ సభ నిర్వహించగా జమాతే ఇస్లామి మైనార్టీ ముస్లింలు బహిరంగ సభలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వేలాది మంది ముస్లింలు పాల్గొన్నారన్నారు. గత ప్రభుత్వంలాగ కేంద్రంలో అనేక చట్టాలపైన బిల్లులపైన జగన్ సర్కార్ సపోర్ట్ చేయడం జరిగిందని ఇకనుండి ఇలా ఎప్పుడే జరగదని తెలియజేశారు. టిడిపి ఎల్లప్పుడు ముస్లింమైనార్టీలకు అండగా ఉంటుందన్నారు.

## పంట భీమా సద్వినియోగం చేసుకోండి

-రసాయనిక రహిత ఆహార కూరగాయాలతోనే ఆరోగ్యం...



**వెలుగోడు, నవంబర్ 4, ప్రభాతవార్త:** వెలుగోడు మండల ఎంపీడిఓ కార్యాలయం నందు ఏవో పవన్ కుమార్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ ఆహార ఉత్పత్తుల కూరగాయల ప్రదర్శన నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు రసాయనక రహిత ఆహార కూరగాయల వల్ల మంచి ఆరోగ్యం కలుగుతుందని మార్కెట్‌లో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులకు డిమాండ్ ఎక్కువగా ఉందని తెలిపారు. రైతులందరు రసాయనిక రహిత వ్యవసాయం చేపట్టాలని ఏవో కోరారు. అలాగే రబీలో సాగుచేసే పంటలకు పంట భీమా కొరకు ప్రిమియం నగదు మీసేవా కేంద్రం నుంచి చెల్లించాలని భీమా సదుపాయం రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏవో కోరారు. ఈకార్య క్రమంలో ఎంపీడిఓ మదుసూధన్‌రెడ్డి, హౌసింగ్ ఏఈ శ్రీనివాసులు, ఉపాధి హామి ఏపిఓ మల్లిఖార్జున, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మెహబూబ్ బాష, కృష్ణస్వామి, సోమేశ్వరమ్మ, తులశమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బనగానపల్లె కూరగాయల మార్కెట్‌లో ప్లాస్టిక్ వాడకాన్ని నిషేదిద్దాం

– బిసి ఇందిరారెడ్డికి ఘనస్వాగతం పలికిన టంగుటూరి శీనయ్య బృందం

– బిసి ఇందిరారెడ్డి



**బనగానపల్లె, నవంబర్ 4, ప్రభతవార్త:** బనగానపల్లె పట్టణంలోని స్థానిక రాయల్ కూరగాయల మార్కెట్ నందు సోమవారం రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి సతీమణి రాష్ట్ర థాయ్ బాక్సింగ్ చైర్ పర్సన్ బిసి ఇందిరారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయి ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల వాడకాన్ని నిషేదించడం పట్ల వ్యాపారులకు అవకగాహన సదస్సు నిర్వహించారు.ముందుగా బిసి ఇందిరారెడ్డి అక్కడికి చేరుకోగానే ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు, టిడిపి నంద్యాల విభాగం వాణిజ్య పార్లమెంటు అధ్యక్షులు టంగుటూరి శీనయ్య ఆధ్వర్యంలో బిసి ఇందిరారెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. ఈసందర్బంగా బిసి ఇందిరారెడ్డి మాట్లాడుతూ మానవ మనుగడకు ప్లాస్టిక్ చాల ప్రమాదకరమని, భావి తరాలకు ముప్పు వాటిల్లే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. కావునా తక్షణమే ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల వాడకాన్ని పూర్తిగా నిషేధించాలన్నారు వాటికి బదులు పేపర్ బ్యాగులు, జూట్ బ్యాగులను వినియోగించాలని వ్యాపారులకు బిసి ఇందిరారెడ్డి పిలుపునిచ్చారు. అదేవిధంగా బనగానపల్లె నియోజవర్గంలో ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు వాడకం పూర్తిస్థాయిలో నిషేధించి పచ్చని చెట్లను పెంచాలన్నారు. నా బనగానపల్లె నా ఆరోగ్యం కార్యక్రమానికి బిసి ఇందిరారెడ్డి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ప్రతిఒక్కరు ఈ విషయాన్ని దృష్టిలోఉంచుకొని ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధిస్తు బనగానపల్లె పట్టణాన్ని ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దాల న్నారు. సోమశేఖర్, రవి, సత్య, గౌడ్, సంఘం హోటల్ హైదర్, ఎర్రబోలు పవన్ కుమార్‌రెడ్డి బిసి మదనభూపాల్‌రెడ్డి, తలారి తిరుమలయ్య, జి సూర్య నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## 10వ తేదీన ఎస్సీ,ఎస్టీ అభ్యర్థులకు స్క్రీనింగ్ టెస్ట్‌కు పరీక్ష

**నంద్యాల,హాస్పటల్, నవంబర్ 4, ప్రభాతవార్త :** సంచాలకులు సాంఘీక సంక్షేమ శాఖ తాడేపల్లి కార్యాలయం వారి ఆదేశాల మేరకు ఈ నెల 10 వ తేదీన ఉచిత డిఎస్సీ రెసిడెన్స్‌యల్ కోచింగ్ శిక్షణ కొరకు ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు స్క్రీనింగ్ టెస్టుకు సంభంధించిన పరీక్షను నిర్వహించడం జరుగుతుందని జిల్లా షెడ్యూల్ కులముల సంక్షేమ సాధికారత అధికారి యం.చింతామణి ఒ ప్రకటనలో తెలిపారు. స్క్రీనింగ్ పరీక్షలో పాల్గొను 622 మంది విద్యార్థులకు ఎస్ఎంఎస్ ద్వారా సమాచారం పంపుతారని తెలిఇపారు. స్క్రీనింగ్ టెస్ట్ ఆన్‌లైన్ మోడ్‌లో మాత్రమే నిర్వహించబడుతుందని తెలిపారు. స్క్రీనింగ్ టెస్ట్ 160 బిఇట్‌లను కలిగి 80 మార్కులకు ఉంటాయని తెలిపారు. కావున దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఈ విషయాన్ని గమనించాలని జిల్లా అధికారి తెలిపారు.

## 6న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ కప్పట్రాళ్లకు రాక..

**దేవనకొండ, నవంబరు 4, ప్రభాతవార్త** కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్ట్‌లో యురేనియ తవ్వకాల ప్రతిపాదిత ప్రాంత పరిశీలన నిమిత్తం ఈ నెల 6వ తేదీన సిపిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణ పర్యటించనున్నట్లు సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి ఎం నరసరావు సోమవారం ఒ ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్ట్ నందు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో యురేనియం తవ్వకాలకు కేంద్రం 68బోర్లకు అనుమతులు ఇవ్వడం వలన పరిసర 20గ్రామాల ప్రజలు తీవ్ర స్థాయిలో ఆందోళన చెందుతున్నారు. ప్రజలకు,పంటపొలాలకు,జీవరాశులకు తీవ్ర నష్టం కలిగించే దుస్థితి ఏర్పడింది. యురేనియం తవ్వకాలకు కేంద్రం ఇచ్చిన అనుమతుల రద్దుకై పాలక ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజల్లో మరింత చైతన్యవంతంకై సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పర్యటిస్తున్నట్లు తెలియజేశారు. సిపిఐ రామకృష్ణతో పాటు కప్పట్రాళ్ల పర్యటనలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు పి రామచంద్రయ్య,సిపిఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య,జిల్లా కార్యవర్గ సభ్యులు కె మద్దిలేటిశెట్టిలు కూడా పాల్గొననున్నట్లు తెలిపారు.

## కార్తికమాసం ఏర్పాట్లును పరిశీలించిన ఎమ్మెల్యే బుడ్డా



**శ్రీశైలంప్రాజెక్టు, నవంబర్04, ప్రభాతవార్త** శ్రీశైలంలో భక్తుల సౌకర్యార్ధం దేవస్థానం ఏర్పాటు చేసిన సౌకర్యాలను శ్రీశైలం ఏమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి దేవస్థానం అధికారులతో కలసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఏమే ల్యే మాట్లాడుతూ క్యూలైన్లలో వెళ్తున్న భక్తులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. స్పర్శదర్శనం, శ్రీ ఘ్రదర్శనం,అతిశీఘ్రదర్శనం క్యూలైన్ల ద్వారా వేళ్లే భక్తులకు సౌకర్యావంతంగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకునే విధంగా అయా చర్యలు చేపట్టాలన్నారు.అదే విధంగా గోశాలను పరిశీలించి,గోసంరక్షణకై తీసుకోబడుతున్న చర్యలు తదితర అంశాలపై ఇన్‌చార్జ్ ఈఓ చంద్రశేఖర్‌రెడ్డిని అడిగితెలుసుకున్నారు.ఈక్రమంలోనే అవసరమైన మేరకు గోసంరక్షణ కోసమై గోశాలలో మరో షేడ్డును కూడా నిర్మించాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు.గోసంరక్షణ విషయంలో గ్రాసం,వాడుతున్న మందులు,తదితర వంటివాటిని అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు.ఈ సందర్భంగా శాసన సభ్యుల సమక్షంలో ఎల్.వి.ప్రసాదరెడ్డి మార్కపురం వారు పలు రకాల గోవుల ఔషధాలను గోసంరక్షణశాలకు విరాళంగా అందజేసారు.దాతలు మాట్లాడుతూ వారి తండ్రిగారైన పశువైద్యులు స్వర్గియ డా.ఎల్.వి.నారయణరెడ్డి జ్ఞాపకార్థం ఈ గోవులకు సంబందించిన మందులను అందజేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు,శ్రీశైలదేవస్థానం ఇన్‌చార్జ్ ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి,ఈఈ నరసింహారెడ్డి,ప్రజాసంబందాల అధికారి టి.శ్రీనివాసరావు,శ్రీశైలప్రభ సంపాదకులు డాక్టర్ అనిల్‌కుమార్,అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన పదవ తరగతి విద్యార్థి పెద్దయ్య,



**పత్తికొండ, నవంబరు 4, ప్రభాతవార్త :** ఈ నెల 2వ తేదీన కర్నూలులో జరిగిన అండర్-17 క్రికెట్ సెలక్షన్స్‌లో పత్తికొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదవుతున్న కొండపల్లి పెద్దయ్య రాష్ట్రాస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయులు రాజేష్ ఆగోల,రజియా భాను,దేవిభాయిలు తెలిపారు. ఇదే నెలలో గుంటూరులో జరిగే రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలలో పాల్గొంటాడని తెలిపారు. ఎంపికైన విద్యార్థికి ప్రధానోపాధ్యాయులు వి మాలతి,ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## జిల్లాస్థాయి కరాటే పోటీల్లో లిటిల్ ఏంజిల్స్ విద్యార్థుల ప్రభంజనం



**వెలుగోడు, నవంబర్ 4, ప్రభాతవార్త:** జిల్లా జిత్‌కునేడు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నంద్యాల రామకృష్ణ డిగ్రీ కళాశాల స్వామి వివేకానంద ఆడిటోరియం నందు జిల్లా స్థాయి కరాటే పోటీలు మరియు రాష్ట్రస్థాయి సెలెక్షన్లు జరిగాయి. ఈపోటీల్లో వెలుగోడు పట్టణ లిటిల్ ఏంజిల్స్ పాఠశాల విద్యార్థులు జె ఆశ్విక్ ఫుల్ హాక్ 40 కేజిల కేటగిరి నందు మొదటి స్థానం, వై నాగజస్వంత్‌రెడ్డి 85 కేజిల కేటగిరి నందు మొదటి స్థానం, ఎస్ ఇర్ఫాన్ 65 కేజిల కేటగిరి నందు మూడోస్థానం నిలిచారని అదేవిధంగా రాష్ట్రస్థాయికి ఎన్నుకోబడ్డారని లిటిల్ ఏంజిల్స్ పాఠశాల కరస్పాండెంట్ డా.ఎం ఎఫ్ ఇమ్మానియేల్ తెలిపారు. ప్రధానోపాధ్యాయురాలు అప్పియ ప్రశాంత ఉపాధ్యాయులు ప్రతిభ చాటిన విద్యార్థులను విజేతలుగా నిలవడానికి కృషిచేసిన మాస్టర్ జై చంద్రబాబును అభినందించారు.

## వైన్‌షాపులు తనిఖీ చేసిన జిల్లా అధికారి విశ్వేశ్వరరావు



**పత్తికొండ, నవంబరు 4, ప్రభాతవార్త** ఇటీవల కూటమి ప్రభుత్వం నూతనంగా లాటరీ పద్ధతిలో వైన్‌షాపులను ఏర్పాటు చేయడం జరిగింది. అయితే ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎమ్మార్పీ ధరలకు మద్యం విక్రయిస్తున్నారా..లేదా అని..జిల్లా అధికారి విశ్వేశ్వరరావు సోమవారం పట్టణంలోని వైన్‌షాపులను తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా ఏర్పాటు చేసిన మద్యం దుకాణాల దగ్గర ప్రజల నుండి ఎలాంటి ఫిర్యాదులు లేకుండా మద్యం దుకాణాలు ఏర్పాటు చేశామన్నారు. ఎమ్మార్పీ ధరలకే మద్యం విక్రయించాలని దుకాణదారులకు సూచించారు. అలాగే స్టాక్ పాయింట్‌ను పరిశీలించారు. ఈయనవెంట ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్జీదారుల సంతృప్తే ముఖ్యం

**కర్నూలు మున్సిపల్, నవంబర్ 4, ప్రభాతవార్త:** ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వస్తున్న ఫిర్యాదులను ఆర్జీదారులు సంతృప్తే ముఖ్యంగా సానుకూల దృక్పదంతో పరిష్కరించాలని నగర పాలక కమిషనర్ ఎస్ రవీంద్రబాబు అధికారులకు సూచించారు. సోమవారం నగర పాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 17 ఆర్జీలువచ్చాయి. ఒక్కొక్క అర్జీదారుడి నుండి ఫిరా ్యదు స్వీకరిస్తు వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కమిషనర్ సంబంధిత అధికారులను అదేశించారు. కార్య క్రమంలో ఆదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, ఆరోగ్యధికారి విశ్వేశ్వర్‌రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ఎస్ఈ రాజశేఖర్, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## సొంతగూటికి చేరిన లింగప్పయాదవ్...

– వైఎస్సార్‌ఎస్‌యూ స్టూడెంట్ యూనియన్ నుంచి తిరిగి ఏఐఎస్ఎఫ్‌లోకి..




**ఆదోనిలీగల్, నవంబర్04, ప్రభాతవార్త;** అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) పట్టణ సమితి ఆధ్వర్యంలో స్థానిక ఏఐవైఎఫ్ కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.షాబీర్బఆషా ఆధ్వర్యంలో వైఎస్సార్ ఎస్‌యూ విద్యార్థి విభాగం నుంచి ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘంలో వైఎస్సార్ ఎస్‌యూ నాయకులు లింగప్ప, శేఖర్, అంజి, చరణ్, సంజీవ్, మహేంద్రతో పాటు 15 మంది సోమవారం చేరారు. అనంతరం షాబీర్‌బాషా మాట్లాడుతూ గతంలో ఏఐఎస్ఎఫ్‌లో పనిచేసి కొన్ని అనివార్య కారణాల వల్ల, కుటుంబ పరిస్థితుల రీత్యా 2021 సంవత్సరంలో వైఎస్సార్‌ఎస్‌యూకు వెళ్లడం జరిగిందన్నారు. అక్కడ వెళ్లినా చేసేదేమీ లేదని తెలుసుకుని వైఎస్సార్ విద్యార్థి నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. తెలిసి తెలియక తప్పు చేశామన్నారు. మమ్మల్ని మన్నించి ఇప్పుడు ఏఐఎస్ఎఫ్‌లో పనిచేయడానికి అవకాశం కల్పించాలని కోరారు. అందుకు ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘంలో చేర్పించుకోవడం జరిగిందన్నారు. నూతన నాయకత్వం ఆదోని పట్టణంలో ఉన్న విద్యారంగ సమస్యలపైన శ్రమించి అలుపెరగని పోరాటాలు చేసి ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాన్ని బలోపేతం చేయాలన్నారు. ఈ సందర్భంగా లింగప్ప మాట్లాడుతూ ఇకపై ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి, పార్టీ నిర్ణయాలకు కట్టుబడి పనిచేస్తామన్నారు. గతంలో చేసిన తప్పు ఎప్పుడూ చేయనని, తప్పు చేస్తే పార్టీ ఈ నిర్ణయం తీసుకున్న దానికి కట్టుబడి ఉంటానన్నారు. ప్రాంతీయ విద్యారంగ సంస్థలపైన విద్యార్థులను కలుపుకుని పోరాటాలు చేస్తూ విద్యార్థి సంఘానికి బలోపేతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి యు.దస్తగిరి, ఏఐఎస్ఎఫ్ పట్టణ నాయకులు శివ, శ్రీకాంత్, మోహన్, వీరేష్, రమేష్, వీరు తదితరులు పాల్గొన్నారు.

## సిసిరోడ్ల నిర్మాణానికి ఇసుక కొరత రానీయకండి

**నంద్యాల, నవంబరు 4, ప్రభాతవార్తప్రతినిధి**

జిల్లాలో శంకుస్థాపన చేసిన సిసిరోడ్ల నిర్మాణానికి ఇపుక కొరత రానీయవద్దనిగనులు, పంచాయతీ రాజ్ శాఖ అదికారులను జిల్లా కలెక్టరు రాజాకుమారి అదేశాలు జారీ చేశారు.సోమవారము కలెక్టరేట్‌లోని పిజిఅర్‌యస్ హాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో బాగంగా జిల్లా అదికారులతో సమీక్ష నిర్వహించారు.జేసి విష్ణుచరన్‌డిఅర్‌ఓ రామునాయక్ స్పెషల్ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భముగా కలెక్టరు మాట్లాడుతూ పల్లె పండుగ, పంచాయతీ వారోత్సవాల శంకుస్థాపన చేసిన సిసి రోడ్ల నిర్మాణ పనులకు ఇపుక కొరత లేకుండా ముందస్తు ఏర్పాటు చేసుకోవాలని సంబందిత అదికారులను అదేశించారు. ఎన్టీఆర్ భరోసా పింఛనులను 10శాతము పూర్తి చేశారని కలెక్టరు సంబందిత అదికారులను అబినందిస్తు పెండింగులో ఉన్న పింఛనులు మొత్తాలను తిరిగి జమ చేయాలని కలెక్టరు అదేశించారు. పింఛను మొత్తాన్ని తిరిగి చెల్లించన నెరవాడ సచివాలయంలో వెల్ఫేరు అసిస్టెంట్ ను సస్పెండు చేశామన్నారు. అతనిపై క్రిమినల్ కేసులు కూడా నమోదు చేయాలని సంక్షమ శాఖ డిడిని కల్కెరు అదేశించారు.సచివాలయ సిబ్బంది సిసిఏ రూల్సుకు లోబడి చేసేలా చర్యలు తీసుకోవాలని మున్సుపల్ కమీషనర్లు యంపిడిఓలను అదేశించారు. వారంలో రెండు పర్యాయాలు సచివాలయ ను పర్యవేక్షించి సిబ్బందికి తగు అదేశాలు జారీ చేయాలన్నారు. పింఛను పొందతున్న లబ్దిదారులు మరణిస్తే సంబందిత వివరాలును నివేదికల్లో పొందుపరచాలన్నారు. ముసాయిదా ఓటర్ల జాబితాని సిద్దంచేవామని ఈ నెల 9,10మరియు 23,24 తేదిల్లో ప్రత్యేక ఓటర్ల సవరణ కార్యక్రమం ద్వారా దరఖాస్తులు స్వీకరించి జాబితాలో చేర్పులు మార్పులు చేయాలన్నారు. నంద్యాల డోన్ డివిజన్‌లో ఉన్న రోడ్డు ఓవర్ బ్రిడ్జ్ రోడ్డు అండర్ బ్రిడ్జ్‌పనులను సంబందించిన నివేదికనలు పంపనాలన్నారు. ఈనెల 9 వ తేది రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీశైలం పర్యటనకు వచ్చే అవకాశము ఉన్నందున సంబందితేర్పాట్లు చేసుకోవాలని సంబందిత అదికారులను అదేశించారు. విజయవాడశ్రీశైలం మద్య సీ ప్లేన్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి వచ్చే అవకాశము వుందని ఇందుకు తగ్గ ఏర్పాట్లు చేసుకోవాల్సిందిగా పర్యాటక రెవెన్యు పంచాయతీరాజ ం దేవాదాయ జలవనరులు, మత్స్యశాఖ అదికారులను కలెక్టరు అదేశించారు. ఉపాది మామీ కింద గోకుల షెడ్ల నిర్మాణాలకు సంబందించిన ప్రతిపాదనలు మంగలవారము సాయంత్రంలోగా పంపాలని కలెక్టరు అదేశించారు. అలాగే వనాలు పశుగ్రాసం సోక్ పిట్ల నిర్మాణాలకు కూడా ప్రతిపాదనలు పంపాలని కలెక్టరు అదేశాలు జారీ చేశారు.

# కార్తీక మాసం ప్రారంభం... ఆధ్యాత్మిక దీక్షలో కార్తీక శోభ

: శ్రీశైలం పుణ్యక్షేత్రంలో శివదీక్ష మాలధారణ
: నెలరోజులకుపైగా ప్రత్యేక పూజలు కొనసాగించేందుకు భక్తాదులు
: టిడిపి మండల అధ్యక్షుడు శివప్రసాద్‌రెడ్డి శివమాల దీక్ష
: గోశాలలో గోమాతకు పసుగ్రాసం అందిస్తున్న అధ్యక్షుడు



**ఆత్మకూరు, నవంబర్04, ప్రభాతవార్త:** పుణ్యస్నానాలు తెల్లవారకముందే పూజలు ఉపవాస వ్రతలు జన్మజన్మల పాపాలను ప్రక్షాలన చేస్తూ అనంతమైన పుణ్యఫలాలను ప్రసాదించే మహిమానిత్యమైన మాసం కార్తీక మాసం. దేశంలోనే జ్యోతిర్లింగాలలో ఒకటైన బ్రహ్మరాంభిక మల్లికార్జున స్వామి ఆశీస్సుల కోసం కార్తీకమాసంలో శివదీక్ష మాలధారన వేసి దాదాపు నెల రోజులకు పైగా కార్తీకశోభను స్మరించుకుంటూ ఆధ్యాత్మికలో భక్తితో వివిద పుణ్యక్షేత్రాలను సందర్శించి దేవతలు, దేవుళ్ల ఆశీర్వాదాలను పొందుతూ ఉంటారు. చంద్రమానం ప్రకారం కార్తీక మాసం ఎనిమిదవది శరదృతువులో రెండవ మాసం ఈ మాసంలో పూర్ణిమనాడు చంద్రుడు కృత్తికా నక్షత్ర సమీపంలో సంచరిస్తూ ఉండడం వల్ల ఈ మాసానికి కార్తీకమాసం అని పేరు వచ్చింది. స్కంద పురాణంలో పేర్కొన్న కార్తీకమాసానికి సమానమైన మాసం లేదు. శ్రీ మహావిష్ణుసమానమైన దేవుడు లేదు. వేదముతో సమానమైన శాస్త్రము లేదు. గంగతో సమానమైన తీర్థము లేదు అని అర్థం. శివునికి ప్రీతిపా త్రమైన మాసం కార్తీక మాసం. ప్రతి ఏటా దీపావళి వెళ్లిన రెండు రోజులులోనే పవిత్రమైన కార్తీకమాసం ప్రారంభం అవుతుంది. ఈనెలలో శివమాలధారణ ధరించి భక్తితో దీక్షను కొనసాగించి పుణ్యస్నానాలు ఆచరించేందుకు తెల్లవారకముందే ఇంటి ముందర దీపం వెలిగించి నదులలో పవిత్రమైన పుణ్యక్షేత్రాల వద్ద స్నానాచారాలను కొనసాగిస్తున్నారు. ఈ మాసంలో భక్తకోటి యావత్తు కఠిన నిష్టితతో చేపట్టే నోములకు ఎంతో ప్రాధాన్యం ఇస్తారు. ఈ మాసంలో పాడ్యమి, చవితి, పౌర్ణమి, ద్వాదశి తిదులో శివపార్వతుల అనుగ్రహం కోసం పూజలు చేస్తుంటారు. నల్లమలలో వెలసిన సప్తశివాలయా లలో నేటి నుంచి కార్తీక శోభలో ప్రత్యేక పూజలు కొనసాగనున్నాయి.

**కార్తీకమాసంలోనే శివమాలధారణతో భక్తితో ప్రత్యేక పూజలు...** ప్రతి సంవత్సరం కార్తీకమాసం వచ్చిందంటే భక్తితో శివమాలధారణ ధరించి ఆద్యాత్మికతో ప్రత్యేక పూజలు చేస్తూ చేసిన పాపాలు అన్నింటిని తొలగించి శివపార్వతుల ఆశీస్సులతో కార్తీకమాసంను కొనసాగిస్తారు. టిడిపి అధ్యక్షుడిగా ఆత్మకూరు మండల పరిధిలోని వడ్లరామాపురం గ్రామానికి చెందిన శివప్రసాద్‌రెడ్డి ప్రతి సంవత్సరం శివపార్వతులతో ఆశీస్సులు తీసుకునేందుకు భక్తితో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. మన భారతీయ సంస్కృతికలో కార్తీకమాసం వచ్చిందంటే ఆ నెల రోజులు పండుదినాలే అందులోను కార్తీకమాసం చాల ముఖ్యమైనది. నల్లమలలో వెలసిన సప్తశివాల యాలలో రుద్రాభిషేకాలు, రుద్రపూజలతో పాటు ఎన్నో విశేష మైన పూజలు చేస్తూ భక్తిని చాటుకునే విదంగా కార్తీక మాసాన్ని ప్రారంభించడంతో మండల అధ్యక్షుడు శివప్రసాద్‌రెడ్డి ప్రభాతవార్తతో ప్రత్యేకించి మాట్లాడారు..

## భగవద్గీత ఓ జీవనగీత



**నందికొట్కూరు, నవంబర్ 4, ప్రభాతవార్త:** భగవద్గీత మానవుడు ఎలా శ్రేష్ట మానవుడుగా పరిణతి చెందవలెనో, జీవితాన్ని ఎలా తీర్చిదిద్దుకోవాలో తెలుపుతుందని భగవద్గీత జీవనగీత అని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్. మల్లు వేంకటరెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని నవనంది విద్యాసంస్థలలో ఏర్పాటు చేసిన మానవులందరికి భగవద్గీత పుస్తక ప్రసాదం విద్యార్థులకు ఉచితంగా అంధించే కార్యక్రమంలో ఆయన పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి భగవద్గీతపై ప్రసంగించారు. కర్నూలు జిల్లా విశ్రాంత వైద్య అధికారి డా.పూజారి మోక్షేశ్వరుడు మాట్లాడుతు విద్యార్థులకు భగవద్గీత పాఠ్యాంశంగా ప్రవేశపెట్టాలని అప్పుడే సమాజంలో దుష్పరిణాలు దూరం అవుతాయన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం శుభపరిణామాలని నవనంది విద్యాసంస్థల అధినేత బి.శ్రీధర్ తెలిపారు. అనంతరం విద్యార్థులకు, ఇతరులకు భగవద్గీత ఉచిత పుస్తక ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మప్రచార మండలి సభ్యులు శివశంకర్‌రెడ్డి, పాఠశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే విరుపాక్షిని దూషించడం తగదు



**దేవనకొండ, నవంబరు 4, ప్రభాతవార్త**

మండల పరిధిలోని కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్ట్‌లో 2017లోనే మాజీ ఎంపిపి రామచంద్రనాయుడు ఆద్వర్యంలో యురేనియం తవ్వకాలపై తీర్మాణాలు చేసినట్లు ఆ గ్రామస్తులు చెప్పడంతోనే ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి వారిపై ఆరోపణలు చేశారని, ఎమ్మెల్యేను దూషించడం తగదని మండల ఎంపిపి భర్త లుముంబా, జడ్పిటిసి కిట్టు, వైసిపి నాయకులు హనుమంతరెడ్డిలు ఖండించారు. సోమవారం మండల కేంద్రమన దేవనకొండలో వైసిపి ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. యురేనియం తవ్వకాలపై గత టిడిపి ప్రభుత్వం అనుమతులు ఇచ్చి 2023 వైసిపి ప్రభుత్వంపై బురద చల్లడం తగదన్నారు. ఎమ్మెల్యే విరుపాక్షిని దూషించే హోదా కప్పట్రాళ్ల కుటుంబానికి లేదన్నారు. ఈ సమావేశంలో వైసిపి నాయకులు గఫూర్, నరసింహయ్య స్వామి, మీనిగ కృష్ణ, కొత్తపేట బాబు, చంద్రన్న, అంజి, జుబేర్, రంగస్వామి, కేశన్న, శ్రీరాములు, మద్దిలేటి, లింగన్న, అశోక్ పాల్గొన్నారు.

## రైతు సమస్యలపై గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట సిపిఐ ధర్నా




**కోడుమూరు, నవంబర్ 4, ప్రభాతవార్త :** రైతు సమస్యలపై సోమవారం స్థానిక సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో కోడుమూరు మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన రైతు సమస్యలపై ఆంధోళన కారులు తీవ్ర స్థాయిలో ఎండగట్టారు. ఈ సందర్భంగ ధర్నానుద్ధేశించి మండల సిపిఐ కార్యదర్శి రాజు మాట్లాడుతూ ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం రైతులను అన్ని విధాలుగా ఆకుంటామని హామీలిచ్చి అధికారంలో రాగానే రైతులను పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఈ ఏడాది కురిసిన అధిక వర్షాలకు అంతంత మాత్రంగా వచ్చిన దిగుబడులకు మార్కెట్లలో ఆశించిన మేరకు ధరలు లేక రైతులు ఇబ్బందులకు గురౌతున్నారన్నారు. ఈ ప్రాంతంలో రైతులు సాగు చేసిన ఉల్లి, పత్తి పంటలకు గిట్టుబాటు ధరలు లేవన్నారు. అంతే గాక ఈ ఏడాది పంటలకు పెట్టిన పెట్టుబడులు కూడా రావడం లేదని, అందుకే కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించి ఖరీఫ్ సీజన్‌లో నష్ట పోయిన రైతులకు ఎకరాకు 20 వేల రూపాయలు అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రంను గ్రామ సచివాలయ కార్యదర్శి అజయ్ భాస్కర్‌కు అందించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు నాగరాజు, ఆదన్న, హరిజన గిడ్డయ్య, నాగన్న, తెల్లప్ప, రమేష్, వెంకటగిరి గిడ్డయ్య, కొండన్న, శ్రీరాములు, పెద్దయ్య కౌలుట్ల, ఆటో మధు తదితరులు పాల్గొన్నారు.

## ముఠా కక్షలే ప్రజాస్వామ్య మనుగడకు విఘాతం..

-మానవ హక్కుల వేధిక జిల్లా అధ్యక్షులు కోడి ఉరుకుందప్ప..

**కోసిగి, నవంబరు 4, ప్రభాతవార్త**



ప్రజాస్వామ్య మనుగడకు ముఠాకక్షలే తీవ్ర విఘాతం కల్గిస్తాయని మానవహక్కుల వేదిక జిల్లా ఆధ్యక్షులు కోడి ఉరుకుందప్ప అన్నారు. సోమవారం ఆయన కోసిగిలో విలేకర్లతో మాట్లాడుతు మానవహక్కుల వేదిక నేతృత్వంలో రెండు దశాబ్దాల క్రితమే ముఠాకక్షల విషయమై అద్యాయనం చేసి కర్నూలు జిల్లా పాలేగాళ్ళ పేరుతో ఒక నివేదికను ప్రభుత్వానికి అందించడం జరిగిందన్నారు. అయితే ఈ ముఠాకక్షలను నివారించల్సిన రాజకీయ పార్టీలే జిల్లాలో మెజార్టీ స్థానాలను వారికే కెటాయించడం వల్ల వారే ప్రజాప్రతినిదులుగా కొనసాగుతు ఆదిపత్యం చెలాయిస్తున్నారన్నారు. రాయలసీమ జిల్లాలో ధనబలం, కండబలం, కులబలం, రాజకీయంతో పాటు అదనంగా ముఠాకక్షల కారణంగా ఎన్నికలను ప్రజాస్వామ్య బద్ధంగా జరగనీయకుండ చేస్తున్నారని విమర్శించారు. అందుకే మానవ హక్కుల వేదిక ఆద్వర్యంలో ఈ నెల 9వ తేదిన జిల్లా మహాసభలను కోసిగిలో నిర్వహిస్తున్నామన్నారు. ఈ మహాసభలలో ఉభయ రాష్ట్రాల సమన్వయ కమిటీ సభ్యులు చంద్రశేఖర్ 'జాతీయ నూతన విద్యా విధానం'అనే అంశాన్ని ప్రసంగిస్తారని, అలాగే ఇరు రాష్ట్రాల సమన్వయ కమిటీ సభ్యులు కృష్ణ హాజరై 'ప్రజల హక్కుల ఉద్యమం'పై మాట్లాడాతారని, మరో వక్త రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేష్ 'అభివృద్ధి-విధ్వంసం' అనే అంశాలపై చర్చ ఉంటుందని తెలిపారు.. కావున ప్రజలు వాటిని స్పూర్తిగా తీసుకుని ప్రజా అనుకూల విధానాలను పాలకులు అమలు చేసే విధంగా జరిగే కృషిలో అందరూ భాగస్వామ్యులు కావాలని కోరారు..

## పోలీసుల సమక్షంలో వివాదపు భూమి సర్వే...

:- రెండు దశాబ్దాలుగా ఇరు వర్గాల మధ్య చోటు చేసుకున్న భూవివాదం..
:- రెవెన్యూ రికార్డుల ప్రకారమే భూ సర్వే చేసినట్లు సర్వేయర్ల నివేధిక..
:- ఈ భూ సర్వేతోనైనా ఇరు వర్గాల వివాదం సద్దుమణిగేనా..

**వందగల్లు(కోసిగి), నవంబరు 4, ప్రభాతవార్త**

గత ఇరవై ఏళ్ల నుంచి అనగా రెండు దశాబ్దాల కాలం పాటు పొలం విషయంలో ఇరు వర్గాల మధ్య వివాదం జరుతూనే ఉంది..కాగా కోర్టు తీర్పుతో తాజాగా ఈ పొలం యజమాని భూమిని సాగు చేసేందుకు పొలంలో దిగగా మరో వర్గం వారు ఈ పొలం తమదేనంటూ వారిని అడ్డగించారు..దీంతో ఇరు వర్గాల మధ్య భూ వివాదం చోటుచేసుకుంది..బాదితుడు పోలీసులను, రెవెన్యూ అధికారులను ఆశ్రయించాడు..దీనిని దృష్టిలో పెట్టుకుని రెవెన్యూ అధికారులు తమ వద్దనున్న రికార్డుల ప్రకారం సర్వే చేసేలా చర్యలు తీసుకున్నారు.. ఇందులో భాగంగానే సోమవారం వందగల్లు గ్రామ పరిదిలోని బాదితుడు పొలంలో పోలీసుల సమక్షంలో వివాదపు భూమిని సర్వేయర్లు సర్వే చేసారు..

వివరాలను పరిశీలిస్తే.. కోసిగి మండల పరిధిలోని వందగల్లు గ్రామ రెవెన్యూకు సంబందించి సర్వే నం.28/ఎలో వందగల్లు గ్రామానికి చెందిన హనుమంతరెడ్డి అనేవ్యక్తి పేరుతో 3 ఎకరాల 27 సెంట్లు భూమి రెవెన్యూ రికార్డులలో ఉంది..అంతేకాక వన్‌బి అడంగల్, ఆర్‌వోఆర్‌లో ఇదే పేరు నమోదుఅయింది.. అయితే ఇదే సర్వే నం.28ఎలోనే ఇదే గ్రామానికి చెందిన దళిత హరిజన భీమయ్య, తాయన్న అనే ఇద్దరి కుటుంబ సభ్యుల పేరుతో ఉందని ఈ భూమి మాకు చెందినదని హనుమంతరెడ్డికుటుంబ సభ్యులతో గొడవ పెట్టుకున్నారు..ఈ సంఘటన సుమారు 2004లో వారి మధ్య ఈ భూ వివాదం జరుగుతూనే ఉంది..దీంతో హనుమంతరెడ్డి అప్పట్లోనే కోర్టును ఆశ్రయించారు.. ఈ కోర్టుకూడా వాదోపవాదాలు విన్న తరువాత సర్వే నెం.28/ఎ లో హనుమంతరెడ్డిసాగులోనే ఉన్నట్లు ఈ భూమి సాగుదారుడికే చెల్లుతుందని తీర్పు ఇచ్చినట్లు హనుమంతరెడ్డి దగ్గర కోర్టు ఉత్తర్వులు ఉన్నట్లు చూపుతున్నాడు.. అంతేకాక కోర్టు ఇచ్చిన డిక్రీ ఆర్డర్‌తో పాటు పొలంను సాగు చేసుకోవచ్చని అనుమతి ఇచ్చినప్పటికి పక్క వారు తమను పొలంలోకి దిగనియ్యడం లేదని కోర్టుకు వెళ్లినా న్యాయం జరగలేదని బాదితుడు హనుమంతరెడ్డి వాపోయాడు..ఇది 2004 నుండి 2024 వరకు జరుగుతూనే ఉండడంతో ఇటీవల మరోసారి భూమిలోకి ట్రాక్టర్‌తో దిగగా పక్కవారు అడ్డుకున్నారని వాపోయాడు..కాగా ఈ విషయాన్నిమరోసారి హనుమంతరెడ్డి కోర్టు తనకు ఇచ్చిన తీర్పు నకలుతో పాటు పోలీసులను ఆశ్రయించాడు.. ఇందుకు పోలీసులు కోర్టు ఆర్డర్ కాపీతో పాటు బాదితుడి విన్నపం అర్జీను కోసిగి తహశీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు.. ఈ విషయాన్ని పరిశీలించిన తహశీల్దార్ వందగల్లు గ్రామానికి చెందిన సర్వేనం. 28/ఎలోని భూమిని తమ వద్దనున్న రికార్డుల ప్రకారమే భూ సర్వే చేసి నివేధికను అందించాలని సర్వేయర్లకు ఆదేశించారు..మరిముఖ్యంగా ఈ సర్వే చేసేందుకు పోలీసులు సహకరించాలని పోలీసుల సమక్షంలోనే ఈ భూ సర్వే నిర్వహించాలని, ఈ సర్వేకు ఎవరైనా ఆటంకం కలిగిస్తే వెంటనే అరెస్ట్ చేసేలా పోలీసులకు ఉత్తర్వులు ఇవ్వడంతో సర్వేయర్లు వందగల్లు గ్రామ పరిధిలోని సర్వేనెం.28ఎలోని మొత్తం భూమిని సర్వే చేయడం జరిగింది.. ఈ సర్వే నివేధిక ప్రకారం ఎవరు ఎంత భూమిలో అనుభవదారుడిగా సాగులో ఉన్నారోననే విషయాన్ని రెవెన్యూ అధికారులు నిగ్గుతేల్చాల్సి ఉంది.. ఈ సర్వేతోనైనా ఇరు వర్గాల మధ్య భూ వివాదం సద్దుమణిగుతుందానని గ్రామస్తులు చర్చించుకుంటునా న్నరు..మరి సర్వేయర్లు చేసిన నివేధిక ఎలా ఉంటుందో వేచి చూడాల్సిందే..



## ఎస్‌సి బాలుర వసతి గృహాన్ని మార్చాలి



**ఆదోని, నవంబరు 4, ప్రభాతవార్త**

పట్టణ శివారులో ఉన్న ఎస్‌సి బాలుర కళాశాల విద్యార్థుల వసతి గృహం శిథిలావస్థకు చేరుకుందని తక్షణమే వేరే భవనంలో మార్చాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు డిమాండ్ చేశారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులకు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారని వెంటనే వేరే భవనంలోకి మార్చాలన్నారు. అలాగే భవనాన్ని మరమత్తులు కాకుండ పటిష్టంగా నిర్మాణం చేపట్టి ప్రమాదాలు జరుగకుండ జాత్రలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ పట్టణ కార్యదర్శి శశిధర్, రాజు, గణేష్, యశ్వంత్, రవితేజ తదితరులున్నారు.

## యువతలో ప్రతిభను వెలికితీయాలి



**పాములపాడు, నవంబర్ 4, ప్రభాతవార్త:** గ్రామాల్లో యువతలోని ప్రతిభను వెలికితీయాలని ఎంపీడిఓ చంద్రశేఖర్ అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో నైపుణ్య గణన కార్యక్రమంపై పంచాయితీ కార్యదర్శులకు, సచివాలయ సిబ్బందికి శిక్షణ నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీడిఓ చంద్రశేఖర్ మాట్లాడుతూ నైపుణ గణన ప్రాధమిక లక్ష్యం యువతలోని ప్రతిభను గుర్తించి వారికి అవసరమైన శిక్షణ అందించాలని సూచించారు. అందరికి మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. యువత నైపుణ్యకార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రేపు మండల సర్వసభ్య సమావేశం

**కొలిమిగుండ్ల, నవంబర్ 4, ప్రభాతవార్త:**

కొలిమిగుండ్ల మండల కేంద్రంలో మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం రేపు బుధవారం మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు కె నాగవేణి అధ్యక్షతన మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించబడును. మండల సర్వసభ్య సమావేశానికి జిల్లా, మండల ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, గ్రామ సర్పంచులు, మండల స్థాయి అధికారులు మరియు పంచాయితీ కార్యదర్శులు తప్పక హాజరుకావాల్సిందిగా మండల అభివృద్ధి అధికారి శివప్రసాద్‌రెడ్డి కోరారు. అలాగే మండలస్థాయి అధికారులందరు వారి వారి తాజా ప్రగతి నివేదికలతో సమావేశానికి హాజరుకావాలని ఈసందర్భంగా ఎంపీడిఓ తెలిపారు.

## రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు విద్యార్థి ఎన్నిక



**పాములపాడు, నవంబర్ 4, ప్రభాతవార్త:**

ఉమ్మడి కర్నూలు జిల్లాస్థాయిలోని పాఠశాల విద్యార్థుల మధ్య ఎపీఎస్‌జిఎఫ్ నిర వ్వహించిన క్రీడా పోటీల్లో పాల్గొన్న పాములపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని పెరుమాళ్ళ మౌనిక అథ్లెటిక్స్ విభాగంలో రాష్ట్రస్థాయికి ఎన్నికయ్యారు. రాష్ట్రస్థాయిలో ఈనెల 6, 7 తేదిల్లో జరిగే 4ఇన్‌టు100 మీటర్స్ రిలే పరుగు పందెంలో పాల్గొంటుంది. ఏలూరు జిల్లా కైకవరంలో రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహిస్తారు. ఈసందర్భంగా మౌనికను పాఠశాల హెచ్‌ఎం బి గోపాల్, ఫిజికల్ డైరెక్టరు కె రాజశేఖర్ క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. అదేవిధంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం స్వామిశేఖర్, శ్రీనివాసులు, సుబ్బనాయక్, సాయిరాం, రాంప్రసాద్, ఖాజా వుశేన్, శారదామనోరంజని, శివనాగలక్ష్మీ, దామరేకుల రవి, విజయబాబు, రవీంద్రనాయుడు, రాంమూర్తి, షంశుద్దిన్ విద్యార్థిని ఆశీర్వదిస్తు రాష్ట్రస్థాయిలో కూడ క్రీడల్లో రాణించి విజేతగా నిలవాలని ఆకాంక్షించారు.

## గుర్తుతెలియని మృతదేహం లభ్యం

**వెలుగోడు, నవంబర్ 4, ప్రభాతవార్త:** వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లో గుర్తుతెలియని మృతదేహం లభ్యమయినట్లు వెలుగోడు ఎస్ఐ విష్ణునారాయణ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ రిజర్వాయర్ నందు మృతదేహం తేలియాడుతున్నట్లు సమాచారం అందిందన్నారు. ఈసమాచారం మేరకు ఎస్ఐ విష్ణునారాయణ తన సిబ్బందితో రిజరా వ్వయర్ వద్దకు చేరుకొని మత్య్సకారుల సహాయంతో శవాన్ని రిజర్వాయర్ ఒడ్డుకు తీసుకువచ్చారన్నారు. ఈమృదేహం వయసు 35 నుండి 40 సంవత్సరాలు ఉంటుందన్నారు. ఆకుపచ్చ బ్లూకలర్ లైట్ గల్ల చొక్కా, జీన్స్ పాయింట్ ధరించారన్నారు. తలవెంట్రుకలు నల్లగా ఉన్నాయన్నారు. మృతదేహం వీపు బొబ్బలు ఉన్నాయని తెలిపారు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు తెలిపారు. మృతదేహం ఆచూకి తెలిసిన వారు వెలుగోడు పోలీస్‌స్టేషన్‌కు, లేదా సెల్‌నం.9121101183ని సం ప్రదించాలని కోరారు.

## ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలి

**ఆదోని, నవంబరు 4, ప్రభాతవార్త**




సిఎం చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని రైతుసంఘం జిల్లా నాయకులు కె లక్ష్మిరెడ్డి, రైతుసంఘం జిల్లా సమితి సభ్యులు బసాపురం గోపాల్‌లు అన్నారు. సోమవారం మండల పరిధిలోని 104బసాపురం గ్రామంలో సచివాలయం నందు ధర్నా నిర్వహించి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం చంద్రబాబు ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు అన్నదాత సుఖీభవ, మహిళలకు ఫ్రీ బస్సు, 50సం॥లు నిండిన వారికి పింఛన్లు, 18సం॥లు దాటిన మహిళలకు నెలకు రూ.1500లు, తల్లికి వందనం, నిరుద్యోగ భృతి ఇస్తానని ఇప్పటివరకు ఒక్క హామీని కూడా నెరవేర్చలేదన్నారు. ఈ నెల 11న మండల కార్యాలయం ముందు రైతులతో కలిసి ధర్నా కార్యక్రమం చేపడతామన్నారు. ఈ కార్యక్రమానికి రైతుసంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు గుడిసె ఈరన్న, కాటి భీమన్న, ఏఐవైఎఫ్ పట్టణ మండల నాయకులు అంజిగౌడ్, రమేష్‌కుమార్, రైతులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**నందికొట్కూరు, నవంబర్ 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో విపరీతంగా పెరిగిపోతున్న సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని బ్రాహ్మణకొట్కూరు ఎస్సై తిరుపాల్ తెలిపారు. సోమవారం మండల పరిధిలోని వడ్డెమాను గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైబర్ నేరాలపై తీసుకోవలసిన జాగ్రత్తలు అనే అంశంపై విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలుగా నిలిచిన ఫాతిమాభి, శరణ్య, ఎస్.సమ్రీన్ లకు ఎస్సై బహుమతులను ప్రధానం చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి తోటి వారికి కూడా అవగాహన కల్పించి వీటి పట్ల జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవశ్యకతను ఆయన తెలిపారు. విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి పోటీలు మంచి ఫలితాలు ఇస్తాయని ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పి.రఫి అహ్మద్, ఈశ్వరయ్య, అల్లిహుస్సేన్, నౌమాన్ హుశ్శేన్, నాగసుశీల, శివమ్మ, ఫిజికల్ డైరెక్టర్ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం ఆరోగ్యదాయకం

**పాములపాడు, నవంబర్ 4, ప్రభాతవార్త:**



ప్రకృతి వ్యవసాయంతో పండించిన కూరగాయాలను తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని ఎంపీడిఓ చంద్రశేఖర్ అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఐసిఆర్పీ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కూరగాయల స్టాల్స్‌ను ఎంపీడిఓ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి రసాయనిక ఎరువులు, క్రిమి సంహారక మందులు వాడకుండా ప్రకృతిలో లభించే సహజమైన ఎరువులతో కూరగాయలను పండించడం శుభపరిణామమని తెలిపారు. ప్రధాన పంటకు అయ్యే ఖర్చు కూడ తక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి ఇంటి అవరణలో పెరటి తోటలు, ఆకుకూరలు పెంచడం ద్వారా ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించవచ్చని చెప్పారు. అంతేకాకుండా మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకోవచ్చని వివరించారు. ప్రతి ఒక్కరు ప్రకృతి వ్యవసాయంతో పండించిన ఆకుకూరలు, కూరగాయలు తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో వెలుగు ఏపీఎం ఉమామహేశ్వరీ, కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ రామసుబ్బయ్య, స్వచ్ఛభారత్ కో-ఆర్డినేటర్ చెంచయ్య, కెసి కెనాల్ వర్కు ఇన్‌స్పెక్టర్ నాగేష్, ఐసిఆర్పీ సిబ్బంది అలీం సుల్తాన, పుష్పలత, తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా సిసిరోడ్ల నిర్మాణ పనులు

:- పనులను పరిశీలించిన పంచాయతీరాజ్ డిఈ



**తుగ్గలి, నవంబరు 4, ప్రభాతవార్త :** మండల పరిధిలోని బొందిమడుగుల గ్రామంలో సిసిరోడ్డు నిర్మాణ పనులు ఆ గ్రామ సర్పంచ్ చౌడప్ప, సర్పంచ్ గౌరవ సలహాదారుడు ప్రతాప్ యాదవ్‌ల సమక్షంలో ముమ్మరంగా కొనసాగుతున్నాయి. సిసిరోడ్డు నిర్మాణపు పనులను పత్తికొండ పంచాయతీరాజ్ డిఈ ఆదిశేషయ్య సోమవారం పరిశీలించారు. ఈ సందర్బంగా సర్పంచ్ గౌరవ సలహాదారుడు ప్రతాప్ యాదవ్ మాట్లాడుతూ గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా బిసి కాలనీలో సిసిరోడ్డు లేక కొద్దిపాటి వర్షానికే బురదమయంగా మారడంతో కాలనీవాసులు రాకపోకలు సాగించడానికి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. పత్తికొండ ఎమ్మెల్యే కెఈ శ్యాంకుమార్ సహకారంతో రూ.9లక్షలు ఎన్‌ఆర్‌ఈజిఎస్ నిధులతో సిసిరోడ్డు నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయన్నారు. దీంతో ఆ గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ దశరథ రామిరెడ్డి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ శంకర్‌తో పాటు సచివాలయ సిబ్బంది, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## దూలప్ప మృతి తీరనిలోటు



**ఆలూరు, నవంబరు 4, ప్రభాతవార్త :** మండల పరిధిలోని అరికెర టిడిపి గ్రామ అధ్యక్షుడు కురువ దూలప్ప మృతి పార్టీకి తీరనిలోటు అని టిడిపి రాష్ట్ర రైతు కమిటీ కార్యదర్శి సి నారాయణరెడ్డి అన్నారు. సోమవారం అరికెర గ్రామంలో విద్యుత్ షాక్‌తో మృతిచెందిన టిడిపి గ్రామ అధ్యక్షుడు కురువ దూలప్ప మృతదేహానికి టిడిపి రాష్ట్ర రైతు కమిటీ కార్యదర్శి సి నారాయణరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దూలప్ప కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కుటుంబ సభ్యులకు రూ.5వేలు ఆర్థిక సహాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో అరికెర గ్రామ సర్పంచ్ కుప్పగల్ నాగరాజు, టిడిపి మండల నాయకులు బొగ్గుల రాముడు, బలరాం చౌదరి, భీమేష్‌రెడ్డి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## 6న పగిడ్యాలలో 18వ విడత సామాజిక తనిఖీ బహిరంగ ప్రజావేదిక

**పగిడ్యాల, నవంబరు 4, ప్రభాతవార్త :** పగిడ్యాల మండల అభివృద్ధి ఆవరణంలో ఈ నెల 6వతేదీన 18వ విడత సామాజిక తనిఖీ బహిరంగ ప్రజావేధిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి శ్రీమతి సుమిత్రమ్మ, ఎపిఓ మద్దిలేటి తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద 1.-4-2023 నుండి 31-3-2024 వరకు మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలలో చేపట్టిన పనులపై 25-10-2024 నుండి 30-10-2024 వరకు సామాజిక తనిఖీ బృందం గుర్తించడం జరిగిందన్నారు. ఈ అంశాలపై 18వ విడత సామాజిక తనిఖీ బహిరంగ ప్రజావేధిక కార్యక్రమం 6వతేదీ ఉదయం 10గంటలకు (బుధవారం) నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉపాధిహామీ పథకము హౌసింగ్, పంచాయతీ రాజ్, (పిఆర్అండ్ ఆర్‌డబ్ల్యూఎస్ ) పశుసంవర్ధక శాఖ, ఎస్‌ఎస్‌ఏ పథకము అంశాలపై సామాజిక తనిఖీ బహిరంగ ప్రజావేధిక ఏర్పాటు చేయడం జరుగుతుందనీ కావున సబంధిత అధికారులు ప్రజా ప్రజాప్రతినిధులు అందరు హాజరుకావాలనీ మండల అభివృద్ధి అధికారి శ్రీమతి సుమిత్రమ్మ, ఎపిఓ మద్దిలేటి కోరారు.

# శ్రీగిరిపై పులకించిన లక్షదీపోత్సవం - పుష్కరిణీ హారతి

**శ్రీశైలంప్రాజెక్టు,నవంబర్04,ప్రభాతవార్త :** కార్తిక మొదటి సోమవారం సందర్భంగా పుష్కరిణి వద్ద దేవస్థానం లక్షదీపోత్సవం మరియు పుష్కరిణిహారతి నిర్వహించింది.లోక కల్యాణం కోసం ఈ కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

**లక్షదీపోత్సవం:** ఈ దీపోత్సవం కార్యక్రమంలో పుష్కరిణి ప్రాంగణమంతా కూడా దీపాలను ఏర్పాటు చేయడం జరిగింది.

పుష్కరిణి హారతి(దశవిధ-హారతులు):-సోమవారం సాయంత్రం గం.6.30ల నుంది ముందుగా శ్రీస్వామిఅమ్మవార్లకు మరియు పుష్కరిణికి దశవిధ హారతులు శాస్త్రోక్తంగా ఇవ్వబడ్డాయి.కాగా ఈ కార్యక్రమానికి ముందుగా శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పుష్కరిణి వద్దకు వేంచేబు చేయించి విశేషంగా పూజాదికాలు జరిపించబడ్డాయి.అనంతరం శ్రీస్వామిఅమ్మవార్లకు, పుష్కరిణికి దశవిధ హారతులను ఇవ్వడం జరిగింది. అనంతరం ఓంకారహారతి, నాగహారతి, త్రిశూలహారతి, నందిహారతి,సింహహారతి,సూర్యహారతి,చంద్రహారతి,కుంభ హారతి,నక్షత్రహారతి,కర్పూరహారతి సమర్పించబడ్డాయి.



**దశహారతులు - దర్శనఫలం:**

1)-ఓంకారహారతి:-పరబ్రహ్మ స్వరూపమైన బీజాక్షరమే ఓంకారం.ఈ ఓంకారహారతిని దర్శించడం వలన కష్టాలన్నీ నివారించబడుతాయి.సకల శుభాలు కలుగుతాయి.

2)-నాగహారతి:-ఈ నాగహారతిని దర్శించడం వలన సర్పదోషాలు తొలగిపోతాయి.సంతానం కలుగుతుంది.

3)-త్రిశూలహారతి:-ఈ త్రిశూలహారతిని దర్శించడం వలన అపమృత్యువు అంటే అకాలమరణం తొలగిపోతుంది.గ్రహదోషాలు నివారించబడుతాయి.

4)-నందిహారతి:-ఈ నందిహారతిని దర్శించడం వలన భయం,దు:ఖము ఉండవు.అనందం,ఉత్సాహం,లబిస్తాయి.

5)-సింహహారతి:-ఈ సింహహారతిని దర్శించడం వలన శత్రుబాధలు తొలగుతాయి.మనో ధైర్యం కలుగుతుంది.

6)-సూర్యహారతి:-ఈ సూర్యహారతిని దర్శించడం వలన ఆరోగ్యం చేకూరుతుంది.దీర్ఘాయుష్షు లబిస్తుంది.

7)-చంద్రహారతి:-ఈ చంద్రహారతి దర్శించడం వలన మనశుద్ధి కలిగి,ఈర్ష్య,అసూయ ద్వేషాలు తొలగిపోతాయి.మానసిక ప్రశాంతత లబిస్తుంది.

8)-కుంభహారతి:-ఈ కుంభహారతిని దర్శించడం వలన కోరుకున్న కోరికలు నెరవేరుతాయి.సంపదల కలుగుతాయి.

9)-నక్షత్రహారతి:-ఈ నక్షత్రహారతిని దర్శించడం వలన జాతక దోషాలు తొలగిపోతాయి,చేపట్టిన పనులలో విజయం లబిస్తుంది.

10)-కర్పూరహారతి:-ఈ కర్పూరహారతిని దర్శించడం వలన పాపాలన్నీ తొలగిపోతాయి.యజ్ఞఫలంతో పాటు అష్ట ఐశ్వర్యాలు సిద్దిస్తాయి.

# వైసీపీ కి కొమ్ము కాస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి..!

**- కష్టపడిన కార్యకర్తలకు పనులు చేయించుకోలేక.. పోతున్నాం..**

**- ఓ అవినీతి అధికారి వల్ల పేద విద్యార్థికి అన్యాయం జరిగింది..**

**- జిల్లా ఇంచార్జ్ మంత్రికి ఫిర్యాదు చేసిన నరవ**



**పెద్దకడుబూరు,నవంబరు 4,ప్రభాతవార్త** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 5నెలలైనా ఇంకా తమ మండలంలో పనిచేస్తున్న కొంతమంది అధికారులు వైసీపీ నాయకులకు కొమ్ము కాస్తున్నారని అలాంటి అధికారుల వల్ల కష్టపడిన కార్యకర్తలకు పనులు చేయించుకోలేకపోతున్నామని,ఓ అవినీతి అధికారి వల్ల పేద విద్యార్థికి సీటు రాకుండ పోయిందని టిడిపి రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంత్‌రెడ్డి జిల్లా ఇంచార్జ మంత్రి నిమ్మల రామానాయుడుకు ఫిర్యాదు చేశారు. సోమవారం కర్నూలులో జిల్లా స్థాయి కూటమి నాయకుల సమావేశం జిల్లా ఇంచార్జ మంత్రి ఆద్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి హాజరైన నరవ పెద్దకడుబూరు మండలంలో పనిచేస్తున్న అధికారుల తీరుపై మండిపడ్డారు. పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు టిడిపి కార్యకర్తలు ఎంతో కష్టపడ్డారని వారికి నేడు పార్టీ అధికారంలోకి వచ్చినా తీవ్ర అన్యాయం జరుగుతుందని సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. కార్యకర్తలకు న్యాయం చేయకుంటే పార్టీ ఎలా బలపడుతుందని ఇప్పటికీ ఫీల్డ్ అసిస్టెంట్లు,విలేజ్ బుక్ కీపర్స్ వైసీపి పెట్టిన వారే ఉన్నారని వారిని మార్చుమంటే అధికారులు స్పందించడం లేదని మంత్రికి తెలిపారు. మండల కేంద్రంలో కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాలలో తండ్రి లేని ఓ పేద విద్యార్థికి సీటు కొరకు అప్లై చేస్తే అన్ని అర్హతలు ఉండి కూడా ఆ విద్యార్థికి సీటు ఇవ్వకుండ పిఓ డబ్బులు,కుర్చీలు,బండలు ఇచ్చిన వారికి సీటు అమ్ముకోవడం జరిగిందని విమర్శించారు. తల్లిదండ్రులు లేని పేద పిల్లలు,చదువులు మద్యలో మానేసిన పిల్లలకు సీట్లు ఇవ్వాల్సి ఉండగా అందుకు విరుద్దంగా పనిచేస్తున్న పిఓపై చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు.

## బనగానపల్లె జుర్రేరు వంతెన పనులను పరిశీలించిన మంత్రి బిసి



**బనగానపల్లె రూరల్, నవంబర్ 4, ప్రభతవార్తః** బనగానపల్లె పట్టణంలోని స్థానిక పొట్టి శ్రీరాములు సర్కిల్ అవరణలో గల జుర్రెరు వంతెన పనులను రాష్ట్ర రోడ్డు, భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి సోమవారం అకస్మికతనిఖీ చేశారు. ఈమేరకు సోమవారం కోవెలకుంట్ల మండల సమావేశం నిర్వహించుకొని తిరిగి బనగానపల్లెకు వసు_్తన్న సమయంలో జుర్రెరు వంతెన పనులు మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి పరిశీలించారు. బనగానపల్లె పాత బస్టాండ్ వద్ద జుర్రెరు వంతెన మరమ్మత్తు పనులను ఇటీవలే చేపట్టడం జరిగిందని కావునా ట్రాఫిక్‌ను దృష్టిలోవుంచుకొని వంతెన మరమ్మత్తు పనులు మరింత వేగవంతం చేయాలని మంత్రి అదేశాలు జారీచేశారు. ఈకార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు బుద్ధి చెప్పినా శవ రాజకీయాలు మానరా : ఎమ్మెల్యే గిత్తా జయసూర్య

**నందికొట్కూరుటౌన్, నవంబర్ 4, ప్రభాతవార్త :** వైసీపీ ఐదేళ్ల పాలనతో విసుగు చెందిన ప్రజలు ఎన్నికల్లో అ పార్టీకి బుద్ధి చెప్పినా వైసీపీ నాయకులు శవ రాజకీయాలు చేయడం మానడం లేదని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జయసూర్య మాట్లాడుతూ ముచ్చుమర్రి బాలిక వాసంతి అదృశ్యం సంఘటన జరిగిన గంటల్లోనే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, హోంమంత్రి అనితలు స్పందించారన్నారు. సంబంధిత ఉన్నతాధికారుల అధ్వర్యంలో కేసు విచారణ జరుగుతుందన్నారు. బాధిత కుటుంబానికి తమ ప్రభుత్వం అనాడే రూ.10లక్షల అర్థిక సాయం చేసిందన్నారు. అయితే దొంగలు పడిన అరు నెలలకు అన్న చందంగా సంఘటన జరిగిన నాలుగు నెలల తరువాత వైసీపీ నాయకులకు ఈ సంఘటన గుర్తుకు రావడం శోచనీయమన్నారు. జరిగిన సంఘటన బాధాకరమని, ఇప్పటికైనా వైసీపీ నాయకులకు బాధిత కుటుంబం గుర్తుకు రావడం మంచిదేనని, అ



కుటుంబాన్ని పరామర్శించి అర్థిక సాయం చేయడాన్ని తాము కూడా అహ్వానిస్తున్నామన్నారు. అయితే ఈ సంఘటనలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పందించలేదనడం భావ్యం కాదన్నారు. వైసీపీ నాయకులకు ప్రజలు ఇచ్చిన తీర్పుతో వారు ప్రజల మధ్యలోకి వచ్చేందుకు అవకాశమే లేకుండా పోయిందన్నారు. ఏమిచేయాలో తోచక వారి హయాంలో అలవాటైన శవ రాజకీయాలను తెరపైకి తెస్తూ ముచ్చుమర్రి సంఘటనపై పడ్డారన్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం చేతకాక ఎక్కడి నుంచో వచ్చి ఇక్కడ ప్రభుత్వాన్ని విమర్శిస్తే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. రాష్ట్రంలో ఏ మూలన ఏ చిన్న సంఘటన జరిగినా ప్రభుత్వం క్షణాల్లో స్పందిస్తుందని, వైసీపీ నాయకులు చెప్పే కళ్లబొల్లి మాటలను నమ్మే స్థితిలో ప్రజలు లేరన్నారు. నందికొట్కూరు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రజల నుంచి వచ్చే వినతుల విషయంలో ఎలాంటి జాప్యం జరుగకుండా చర్యలు తీసుకోవాలని అదేశించామన్నారు. తెదేపాను నమ్మి ప్రజలు తమకు ఇచ్చిన అవకాశంతో వారి సంక్షేమం కోసం వారి మధ్యలో ఉంటూ అహర్నిశలు కృషి చేస్తున్నామన్నారు. నియోజకవర్గంలో నిత్యం పర్యటిస్తూ ఎక్కడి సమస్యలు అక్కడే పరిష్కరిస్తున్నామన్నారు. విచారణలో ఉన్న కేసులో వైసీపీ నాయకులు అవగాహన లేకుండా ఏది పడితే అది మాట్లాడితే చట్టపరమైన సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని జయసూర్య హెచ్చరించారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ భాస్కరరెడ్డి, తెదేపా నాయకులు పలుచాని మహేశ్వరరెడ్డి, ముర్తుజావలి, దేశెట్టి శ్రీనివాసులు, షకీల్ అహ్మద్, వేణు, తదితరులు పాల్గొన్నారు.

## విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

**- జిల్లా ఎస్పీ జి బిందు మాదవ్**



**కర్నూలు విద్య, నవంబర్ 12, ప్రభాతవార్తః** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించిన పరిష్కరించాలని పోలీస్ అధికారులను అదేశించిన జిల్లా ఎస్పీ జి మాదవ్. కర్నూలు కొత్తపేటలోని కరూ ్నలు టూటౌన్ పోలీస్‌స్టేషన్ పక్కనున్న ఎస్పీ క్యాంపు కారా ్యలయంలో జిల్లా ఎస్పీ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర ్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రామనికి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర ్భంగా వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని నాకు ఎస్బీఐ యోనో బ్యాంకు రివార్డు పాయింట్స్ పెంచుతామనిచెప్పి నా మొబైల్‌కు ఒక లింకు వచ్చిదని నేను ఆ లింకును క్లిక్ చేస్తే నాకు ఎస్బీఐ యోనో బ్యాంకు యాప్ మాదిరిగా వచ్చిందని నా బ్యాంకు వివరాలు ఎంటర్‌చేయగానే నా బ్యాంకు ఖాతా నుండి సైబర్ నేరగాళ్లు హాక్‌చేసి రూ.47,856లు తీసుకున్నారని తిరిగి రికవరీ చేసి ఇప్పించాలని కర్నూలు వాసవీనగర్‌కు చెందిన మోహన్ ఫిర్యాదుచేశారు. కర్నూలుకు చెందిన శారదమ్మ నా తమ్ముళ్ళకు అటెండర్, వాచ్‌మెన్ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి రూ.5.50 లక్షలు తీసుకొని మోసంచేసిందని కర్నూలు బుధవార పేటకు చెందిన వాణి పుష్పలత ఫిర్యాదు చేశారు. వెల్దుర్తికి చెందిన ప్రశాంత్ బాబు రూ.4 లక్షలు తీసుకొని సివిల్ సప్లయిలో సూపర్‌వైజర్ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి మోసం చేశారని కర్నూలు శ్రీరాం నగర్‌కు చెందిన ఆరుణాదేవి ఫిర్యాదు చేశారు. ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి సోమవారం మొత్తం 88 ఫిర్యాదులు వచ్చాయి. ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్టప్రకారం విచారణ చేసి బాధితులకు న్యాయం చేస్తామని సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ జి బిందుమాదవ్ హామి ఇచ్చారు. కార్యక్రమంలో లీగల్ అడ్వయిజర్ మల్లిఖార్జునరావు, సిఐ శివశంకర్ పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి

**- సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్**



**ఆదోని,నవంబరు 4,ప్రభాతవార్త** ప్రజా సమస్యలను వేగవంతంగా,నాణ్యతగా గడువులోపు పరిష్కారం అయ్యేటట్లు చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ అన్నారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాయలంలో పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం-పిజిఆర్ఎస్ కార్యక్రమంలో పాల్గొని డివిజన్‌లోని ఆయా మండలాల నుంచి వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఆయా శాఖల అధికారులకు సంబంధించిన సమస్యలను తెలియజేస్తూ గడువులోపు నాణ్యతగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బియాండ్ ఎస్ఎల్ఏలోకి వెళ్లకుండ చూడాలన్నారు. వచ్చిన అర్జీలను ఏ ఒక్క అధికారి నిర్లక్ష ్యం చేయకుండ ఎప్పటికప్పుడు పరిష్కరించి అర్జీదారులను సంతృప్తి పరిచేలా చూడాలని అధికారులకు సూచించారు. అనంతరం ఆయా మండలాల నుండి ప్రజల నుండి వచ్చిన సమస్యలను తెలుసుకుని అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయపు పరిపాలనాధికారి కె వసుంధర,డిప్యూటీ ఇన్‌స్పెక్టర్లు ఆఫ్ సర్వేయర్లు శ్రీనివాసరాజు,వేణు సూర్య,డిఎల్‌డిపిఓ నూర్జహాన్,ఆర్‌డబ్ల్యుఎస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పద్మజ,డిప్యూటీ డిఎంహెచ్ఓ సత్యవతి,గృహ నిర్మాణ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్ణీత గడువులోపల చట్ట పరిదిలో సమస్యలు పరిష్కరించాలి - యస్‌పి

**: జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా సమపస్యల వేదికకు 84అర్జీలు**



**నంద్యాల,నవంబరు 4, ప్రభాతవార్తప్రతినిధి:** జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిస్కార వేదిక కార్యక్రమంలో జిల్లా యస్‌పి అదిరాజ్ సింగ్ రానా జిల్లా ప్రజల సమస్యలను స్పష్టముగా తెలుసుకొని వాటిని చట్ట పరిదిలో విచారించి న్యాయం అందించడానికి నంద్యాల పోలీసు శాఖ సిద్దంగా ఉందని తెలిపారు. సోమవారము నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో యస్‌పి అదిరాజ్‌సింగ్ రాఽణా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.ఈకార్యక్రమంలో జిల్లా నలుమూల నుండి 84 పిర్యాదులను యస్:పి స్వీకరించారు. వారి సమస్యలను స్వయంగా విని సానుకూలంగా స్పందించి సంబందిత అదికారులకు పోన్ ద్వారా మాట్లాడి చట్ట పరిదిలో పరిస్కారించాలని అదేశాలు జారీ చేశారు. అంవతే కాక సబ్‌డివిజన పరిదిఒలో సిర్కల పరిదిలో మరియు పోలీసు స్టేషన్ పరిదిలో కూడా ప్రజా సమస్యల పరిస్కార వేదిక కార్యక్రమాన్నినిర్వహించడము జరుగుతుందని అక్కడికి వచ్చిన పిర్యాదుదారులతో మర్యాదపూర్వకముగా మాట్లాడి వారి సమస్యలను పూర్తిగా విని చట్ట పరిదిలో సమస్యలను పరిస్కారించాలని సదురు పిర్యాదులను ప్రజా సమస్యల పరిస్కార వేదిక పిర్యాదులుగనే పరిగనించి సకాలంలో సత్వర న్యాయం చేయాలని జల్లా యస్‌పి పోలీసు అదికారులను అదేశించారు. వికలాంగులు వృద్దులు మహిళల పిర్యాదులకు మొదట ప్రాదాన్యతనిస్తూ సత్వరము సమగ్ర విచారణ జరిపి వారి సమస్యలను పరిస్కరిస్తామని సమస్య తీవ్రతఎలా ఉన్నచట్ట పరిదిలో పూర్తి స్థాయి విచారణ జరిపి నిర్ణీత గడువు లోపల పరిస్కారం అందించడానాకి ఎల్లవేళ్లగ సిద్దంగా ఉంటామని చెప్పారు. ఈకార్యక్రమంలో అదనపు యస్‌నపి యుగందర్‌బాబు పాల్గొన్నారు.

## ఆదాయం తక్కువ అయితే... కిరాణం, కూల్ డ్రింక్ షాపులలో అమ్మించండి

**-నందవరంలో హద్దు అదుపు లేకుండా బెల్టుషాపులు**

**-తమకేమి పట్టనట్లుగా ఎక్సైజ్ పోలీస్ యంత్రాంగం**

**-బెల్టుషాపుల వల్ల కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు దేశాయ్**



**నందవరం, నవంబర్ 4, ప్రభాతవార్తః** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మద్యం ఏజెన్సీలకు కోట్లు వెచ్చించి లక్కీ లాటరీ ద్వారా మద్యం షాపులను ఏర్పాటు చేసింది. ఆ మద్యం షాపుల్లోనే మద్యం బాబులకు మద్యం అమ్మాలని ప్రభుత్వం అదేశిస్తే అందుకు విరుద్దంగా కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేందుకు కొందరి కూటమిలో భాగస్వామ్య నాయకులు హద్దు అదుపు లేకుండా బెల్టుషాపులు నిర్వహిస్తున్నారని తెలుగుదేశం నాయకుడు దేశాయ్ గురురాజారావు అన్నారు. సోమవారం మండల కేంద్రమైన నందవరంలో ఆయన విచ్చలవిడిగా నిర్వహిస్తున్న బెల్టుషాపులను తనిఖీ చేసి స్థానిక బెల్టుషాపు ఎదురుగా విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ ఆధికారులకు ఆదాయం తక్కువ అయితే ఊరు వాడ తేడా లేకుండా ప్రతి కిరాణ కొట్టులోను, కూల్ డ్రింక్ షాపుల్లోను మద్యం అమ్మకాలు నిర్వహిస్తే అధికారులకు ఆదాయం సంవృద్ధిగా అందుతుందన్నారు. గ్రామంలో విచ్చలవిడిగా బెల్టుషాపులు నిర్వహిస్తుంటే పోలీస్ ఎక్సైజ్ యంత్రాంగం తమకేమి పట్టనట్లుగా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహారిస్తున్నారని అధికారులపై మండిపడ్డారు. ఇదంతా చూస్తుంటే కొందరి కూటమి ప్రభుత్వంలో భాగస్వామ్యం పార్టీ నాయకులు కూటమి ప్రభుత్వానికి మచ్చ తెచ్చేవిధంగా చేస్తున్నారు. ఈకార్యక్రమంలో మాజీ సర ్పంచ్ రామన్న గౌడ్, శాదిక్ బాషా, దానియేలు, కళ్ళు శివ తదితరులు తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు

## కూటమి నాయకుల సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే పార్థసారథి



**ఆదోని,నవంబరు 4,ప్రభాతవార్త** కర్నూలు నగరంలోని మౌర్యన్ హోటల్‌లో సోమవారం నిర్వహించిన తెదేపా,బిజెపి, జనసేన కూటమి నాయకుల సమావేశానికి ఆదోని నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి వాల్మీకి హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా నీటి పారుదల శాఖ మంత్రి,కర్నూలు జిల్లా ఇంచార ్జ మంత్రి నిమ్మల రామానాయుడు,భారీ పరిశ్రమల మంత్రి టిజి భరత్,ఎంపి బస్తిపాటి నాగరాజులు పాల్గొన్నారు.

## ప్రాణాంతకంగా మారిన విద్యుత్ తీగలు

**- ఫిర్యాదు చేసినా పట్టించుకోని ట్రాన్స్‌కో అధికారులు**



**కోడుమూరు,నవంబర్ 4, ప్రభాతవార్త ః** స్థానిక శ్రీ వాల్మీకి స్వామి సన్నిధి ప్రాంతంలో ఉన్న కాలనీల్లో 5 కరెంట్ ఫోల్స్ దగ్గర మిద్దెలపై విద్యుత్ తీగలు వేలాడుతుండ డంతో ప్రజలకు ప్రాణాంతకంగా మారాయి. వీటి గురించి కాలని వాసులు అనేక సార్లు స్థానిక ట్రాన్స్‌కో అధికారుల దృష్టికి తీసుకుపోయిన పట్టించుకోవడం లేదని కాలనీ ప్రజలు వాపోతున్నారు. అధికారులకు ప్రతి నెల కరెంట్ బిల్లులను వసూలు చేసుకునే శ్రద్ద కాలనీ వాసులకు తలెత్తే సమస్యలపైనే ఎందుకు స్పందించడం లేదని కాలని వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ తీగలు వేలాడుతున్నడంతో తమకు ఎప్పుడు ఎలాంటి ప్రమాదం సంబవిస్తుందో నన్న భయం భయంతో ప్రతి రోజు కాలం గడుపుతున్నామన్నారు. అంతే గాక వర్షం కురిసిన సమయంలో ప్రాణాంతకంగా మారిన కరెంట్ ఫోల్స్‌ను తాకితికే కరెంట్ షాక్ కొట్టుతున్నాయని, వీటి గురించి కూడా అధికారులకు విన్నవించినా తమ గోడుపై ఏ మాత్రం పట్టించుకోక నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా తమ కాలనీలో ప్రాణాంతకంగా మారిన కరెంట్ తీగలపై వెంటనే యుద్ద ప్రాతిపదికనగా పనులు చేసి ప్రమాదం నుంచి గట్టెకించాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు.

## యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

**- మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి దంపతులు**



**బనగానపల్లె రూరల్, నవంబర్ 4, ప్రభాతవార్తః** బనగానపల్లె మండలంలోని శైవ క్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి అమ్మవార్లను కార్తీకమాసం మొదటి సోమవారం కావడంతో రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి ఆయన సతీమణి రాష్ట్ర స్థాయి బాక్సింగ్ చైర్ పర్సన్ బిసి ఇందిరారెడ్డిలు సోమవారం దర్శించుకున్నారు. ముందుగా మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి దంపతులు ఉదయం 5 గంటలకు ఆలయానికి చేరుకోగానే ఆలయ కార్యనిర్వాహణ అధికారి బి చంద్రుడు, ఆలయ వేద పండితులు కిశోర్ కుమార్ శర్మతో పాటు ఆలయ ప్రధాన అర్చకులు, ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. అనంతరం మంత్రి బిసి దంపతులు ఆలయంలో కొలువుదీరిన శ్రీఉమా మహేశ్వరస్వామి అమ్మవార్లను దర్శించుకొని పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అదేవిధంగా ఆలయంలోని గణపతి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం ఎంతో విశిష్టత కలిగిన ఆలయంలో కొలువుతీరిన యాగంటి బసవన్నకు మంత్రి దంపతులు పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలోని నందిమండపంలో మంత్రి బిసి దంపతులను ఆలయ మర్యాదలతో ఇవో, పాతపాడు సర్పంచ్ బి మహేశ్వర్‌రెడ్డి యాగంటిపల్లె బండి మౌలీశ్వర్‌రెడ్డి, ఆలయ అర్చకులు ఘనంగ సన్మానించి శ్రీస్వామివారి జ్ఞాపికను అందజేశారు. ఈకార్యక్రమంలో భాగంగా మంత్రి బిసి మాట్లాడుతూ యాగంటి ఉమా మహేశ్వరస్వామి అమ్మవార్ల కృపా కటాక్షలు ప్రతిఒక్కరిపై ఉండాలని, ప్రజలందరు సుఖసంతోషాలతో విలసిల్లాలని ఆయన స్వామి వారినికోరుకున్నారు. ఈకార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణ అధికారి బి చంద్రుడు, ఆలయన వేదపండితులు కిశోర్‌కుమార్ శర్మ, ప్రధాన అర్చకులు మహేష్‌శర్మ, సత్యానారాయణ శర్మ, లోక్‌నాథ్ శర ్మ, దేవుడు, రాఘవేంద్ర శర్మ, ఆలయ సిబ్బంది రమేష్‌బాబు, ప్రసాద్, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# శిల్పా కుటుంబంకు పదవులతో అక్కర లేదు.





**నంద్యాల, నవంబరు 4,ప్రభాతవార్తప్రతినిధి** శిల్పా కుటుంబాలని పదవులు ఉన్నా లేక పోయిన ప్రజలకు సేవలు నిత్యము అందిస్తునే ఉంటుందని మాజీ యంయల్ఎ శిల్పారవిచంద్రకిశోరురెడ్డి అన్నారు. సోమవారము శిల్పా సేవా సమితి కార్యాలయంలో అంద్రప్రదేవ్ రాష్ట్ర సహకార యూనిట లిమిటెడ అనంతపురము వారి అద్వన్యంలో స్వయం సహాయ సంఘాల పాలక వర్గ సభ్యులకు మరియు సభ్యులకు సహకార స ంఘం నిర్వహణ విదులు బాద్యతలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించడము జరిగింది.ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మాజీ యంయల్ఎ శిల్పారవిచంద్రకిశోరురెడ్డి హాజరైఊ అర్హులైప 189 మంది మహిళలకు 30లక్షల 20వేల రూపాయమల విలువైన చెక్కులను అంద చేశారు. అనంతరము నిర్వహించిన శిక్షణా కార్యక్రంలో రాయల సీమ సహకరా శిక్షణా కేంద్రకో అపరేటివ్ పర్సన్ బాస్కరరెడ్డి స్వయమం సహాయక మహిళలకు శిక్షణ అందించారు. ఈ సందర్భముగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శిల్పారవిచంద్రకిశోరురెడ్డి మాట్లాడుతూ గత రెండు దవాబ్దాలకు పైగా నంద్యాలలో శిల్పా సేవా సమితి అద్వర్యంలో నిరంతరంగా పలు సేవా కర్యాక్రమాలు అందిస్తున్నామన్నారు.పేదింటి మహిళలకు అర్థిక స్వాలంబన శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ ద్వారా అర్థిక సహాయం అంద చేస్తున్నామని తెలిపారు.అ విదంగా అనేక సేవా కార్యక్రమాలు అందిస్తున్నామని ఐతే తాము చేస్తున్న సేవా కార్యక్రమాలు సవ్యంగా కొనసాగకుండా కొందరు అడ్డుకొనే ప్రయత్నాము చేయడము సరికాదని హితవు పలికారు. ప్రజలకు అందించే సేవా కార్యక్రమాలు చేయడముఏలో తమతో పోటీ పడాఇలే తప్ప అనవసర విమర్శలు తగవన్నారు శిల్పా కుటుంబమునకు అదవులు ఉన గన లేక పోయిన నిత్యము ప్రజలకుసేవలు అందిస్తునే ఉంటుందన్నారు.

